ఓదార్చి.. అభయమిచ్చి..

- చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనోవేదనకు గురై మరణించిన టీడీపీ అభిమానుల కుటుంబాలకు భువనేశ్వరి ఓదార్పు
- అధైర్యపడొద్దని అండగా ఉంటామంటూ భరోసా
- పార్టీ కార్యకర్తలు తమ కుటుంబ సభ్యులని గుర్తుచేసిన భువనేశ్వరి
- వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ
- జగ్గంపేట, పెద్దాపురం, తుని, కాకినాడలలో నాలుగు కుటుంబాలకు పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత
- నిజం గెలవాలి కార్యక్రమానికి వచ్చిన భువనేశ్వరికి మహిళల సంఘీభావం

తమ కుటుంబం కష్టంలో ఉన్నప్పుడు ఆవేదనతో చలించిన ప్రతి కుటుంబానికి రుణపడి ఉన్నామని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిజం గెలవాలి మూడు రోజుల పర్యటనలో భాగంగా భువనేశ్వరి బుధవారం కాకినాడ జిల్లాలో పర్యటించారు. స్కిల్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనోవేదనకు గురై మృతి చెందిన నలుగురు టీడీపీ కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి ఓదార్చారు. ఇంటిపెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్తలు తమ కుటుంబం సభ్యులు వంటివారని, అలాంటి కుటుంబాలు ఆవేదనలో ఉంటే ఓదార్చడం తమ బాధ్యత అని వివరించారు. ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని కోరారు. తొలిరోజు కాకినాడ జిల్లా పర్యటన ముగించుకున్న భువనేశ్వరి బుధవారం రాత్రి బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చేరుకున్నారు.



కాకినాడలో సత్యవతి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న నారా భువనేశ్వరి



ఎర్రకోనేరులో బాధిత కుటుంబానికి రూ.3 లక్షల చెక్కు ఇస్తున్న దృశ్యం

కాకినాడలో సత్యవతి కుటుంబాన్ని ఓదార్చిన భువనేశ్వరి

కాకినాడ సిటీ, జనవరి 24: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించిన సమయంలో వేదనకు గురై మరణించిన నగర తెలుగు మహిళాధ్యక్షురాలు చిక్కాల సత్యవతి కుటుంబాన్ని నిజం గెలవాలి.. కార్యక్రమంలో భాగంగా బుధవారం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో సత్యవతి నివాసానికి విచ్చేసి కుటుంబసభ్యులను ఓదార్చారు. భువనేశ్వరిని చూసి ఆమె కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. సత్యవతి కుటుంబానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రూ.3 లక్షల చెక్కు ఆర్థిక సాయంగా భువనేశ్వరి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, మాజీ మేయర్ సుంకర పావని, నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నేతలు పేరాబత్తుల రాజశేఖర్, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, ఎంఏ తాజుద్దీన్, తుమ్మల రమేష్, వొమ్మి బాలాజీ, గుత్తుల రమణ, వాసిరెడ్డి చిట్టిబాబు, ఎండీ అన్సర్, తుమ్మల సునీత, మల్లిపూడి నాగదీపిక, గుజ్జు దుర్గ పాల్గొన్నారు.

తునిలో నూకరాజు కుటుంబానికి పరామర్శ

తుని రూరల్, జనవరి24: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో మృతి చెందిన ఎర్రకోనేరు గ్రామానికి చెందిన ఇసరపు నూకరాజు కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. ఆమె తేటగుంట శివారు ఎర్రకోనేరుకు చేరుకుని మృతి చెందిన నూకరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడవద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.3 లక్షలు ఆర్థిక సహాయంగా చెక్కును అందజేశారు. ఆమె వెంట టీడీపీ తుని నియోజకవర్గ ఇన్‌చార్జి యనమల దివ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు, జ్యోతుల నవీన్, ఎస్వీఎస్ వర్మ, యనమల శివరామకృష్ణన్, పోల్నాటి శేషగిరిరావు, మోత్కూరి వెంకటేష్, బిక్కిన శ్రీనివాసరావు, చింతమనీడి నాగ సోమరాజు అబ్బాయి, గొల్లపల్లి రాంబాబు తదితరులు ఉన్నారు.



వీరబాబు చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న భువనేశ్వరి



సుబ్బారావు భార్య చెల్లాయమ్మకు రూ.3 లక్షల చెక్కు అందిస్తున్న దృశ్యం



కాకినాడలో పర్యటిస్తున్న చంద్రబాబు సతీమణి భువనేశ్వరితో కరచాలనం చేస్తున్న మహిళలు

జగ్గంపేటలో వీరబాబు కుటుంబానికి పరామర్శ

జగ్గంపేట,జనవరి24: జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామానికి చెందిన పడాల వీరబాబు కుటుంబాన్ని బుధవారం నారా భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గతేడాది సెప్టెంబరు 19న గుండెపోటుతో మృతి చెందిన వీరబాబు కుటుంబ సభ్యులను కలిసి వారికి రూ.3 లక్షల చెక్కును అందజేశారు. నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి బుధవారం మధురపూడి ఎయిర్‌పోర్టు నుంచి జగ్గంపేట మండలం గుర్రప్పాలెం ఉదయం 11 గంటలకు చేరుకున్నారు. నేరుగా వీరబాబు ఇంటికి చేరుకుని అతని భార్యని, కుటుంబ సభ్యులను పరామర్శించడంతోపాటు టీడీపీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్‌బాలయోగి, ఎమ్మెల్యే చినరాజప్ప, నేతలు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఉండవల్లి వీర్రాజు, పాఠంశెట్టి మురళీకృష్ణ, కొత్త కొండబాబు, పాఠంశెట్టి రవి, జ్యోతుల లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో రూ. 3 లక్షల చెక్కు అందజేత

పెద్దాపురం, జనవరి 24 : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర బుధవారం పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో సాగింది. చంద్రబాబును స్కిల్ డవలప్‌మెంట్ కేసులో జైలులో నిర్బంధించిన సమయంలో వేదనకు గురై మృతి చెందిన బుద్దాల సుబ్బారావు కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. మృతుడు భార్య చెల్లాయమ్మ, కుమారులు రాజబాబు, సూరిబాబులను భువనేశ్వరి పరామర్శించి వారికి రూ.3 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు తనయుడు మాట్లాడుతూ తన తండ్రి టీడీపీని ఎంతో అభిమానించేవారని, ఓసారి పార్టీ పనిపై హైదరాబాద్ వెళ్తే తన తండ్రి వద్ద డబ్బులు అయిపోయాయని, విషయాన్ని చంద్రబాబుకు చేరవేస్తే ఆయన సీఎంగా ఉన్న సమయంలో తన తండ్రికి ఏసీ బస్సు టిక్కెట్ తీయించి ఇంటికి పంపించారని గుర్తుచేస్తూ అప్పటికి టిక్కెట్‌ను చూపిస్తూ విలపించారు. దీంతో భువనేశ్వరి సైతం ఇదంతా విని చలించిపోయారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబు రాజు, గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో ఘన స్వాగతం.. నేటి టూర్ షెడ్యూల్ ఇలా..

కాకినాడ జిల్లా పర్యటన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చేరుకున్న నారా భువనేశ్వరికి టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్‌లో బసచేసిన భువనేశ్వరి గురువారం ఉదయం 10 గంటలకు బయలుదేరి పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని అయినవిల్లి మండలం ఎస్.మూలపొలం వెళ్లి బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ చేస్తారు. తర్వాత ఉప్పలగుప్తం మండలం చల్లపల్లికి మధ్యాహ్నం 12.25 గంటలకు వెళతారు. అక్కడి నుంచి అల్లవరం మండలం రెల్లుగడ్డ వెళతారు. 1.40 గంటలకు పేరూరులో లంచ్‌కు ఆగుతారు. అనంతరం రాజోలు అసెంబ్లీ నియోజకవర్గంలోని విశ్వేశ్వరాయపురానికి, అక్కడి నుంచి కపిలేశ్వరపురం మండలం నల్లూరుకు సాయంత్రం 5.30 గంటలకు, మండపేట పరిధిలోని పాలతోడుకు 6.40 గంటలకు, బిక్కవోలు మండలం బలభద్రపురానికి రాత్రి 7.10 గంటలకు చేరుకుని ఆ కుటుంబాలకు చెక్కులు అందిస్తారు.



రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో బాధితులు

గోపాలపురంలో డెంగీ?

ఇందిరమ్మ కాలనీలో విషజ్వరాల విజృంభణ

గోపాలపురం, జనవరి 24: గోపాలపురం ఇందిరమ్మ కాలనీలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో అక్కడ నివసిస్తున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మురికినీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం, చెత్తాచెదారం పేరుకుపోవడమే దీనికి ప్రధాన కారణమని కాలనీవాసులు చెబుతున్నారు. ఇందిరమ్మ కాలనీకి చెందిన ఒకే కుటుంబంలోని ఇద్దరు అన్నదమ్ములు విషజ్వరాల బారిన పడడంతో మొదటి గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందారు.ఇరువురికి డెంగీ లక్షణాలు కనిపించడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అదే కాలనీకి చెందిన ఒక వివాహిత డెంగీ బారిన పడినట్టు సమాచారం. అన్నదమ్ములిద్దరికి తెల్లరక్తకణాల సంఖ్య తగ్గిపోవడంతో రక్తదాతల కోసం ఎదురు చూస్తున్నట్టు తెలిసింది.

నేడు మినీ జాబ్‌మేళా

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 24 : రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గంలోని జిల్లా ఉపాధికల్పనా కార్యాలయం ప్రాంగణంలో ఈ నెల 25వ తేదీన మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నామని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి హరీష్‌చంద్రప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం.కొండలరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఎల్ఐసీ, టాటా ఎలక్ట్రానిక్స్, అపోలో ఫార్మసీ తదితర కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఉద్యోగాలకు 19 నుంచి 40 ఏళ్ల మధ్య ఉన్నవారు అర్హులన్నారు. ఆసక్తిగలవారు గురువారం ఉదయం పది గంటలకు హాజరుకావచ్చన్నారు. మరిన్ని వివరాలకు 91339 12947 నెంబరులో సంప్రదించాలని కోరారు.

కుక్కను తప్పించబోయి.. ప్రమాదానికి గురై

కౌలు రైతు మృతి



కొవ్వూరు, జనవరి 24 : కుక్కను తప్పించబోయి..రోడ్డు పక్కన వేసిన రాళ్ల గుట్ట పైకి ఎక్కి ప్రమాదానికి గురై ఒక వ్యక్తి మృతిచెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నిడదవోలు మండలం పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన జగతి రాంబాబు (42) అదే గ్రామంలో పూలతోట కౌలుకి తీసుకుని సాగు చేసుకుంటూ జీవిస్తున్నాడు.బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు పూలతోటకు వెళ్లి పువ్వులు కోసుకుని మోటారుసైకిల్‌పై బొబ్బర్లంక మార్కెట్‌లో ఇచ్చి వెనక్కి తిరిగి వస్తుండగా కొవ్వూరు మండలం సీతంపేట గ్రామంలో కుక్కను తప్పించబోయి రోడ్డు ప్రక్కన రాళ్లగుట్ట పైకి ఎక్కి ప్రమాదానికి గురయ్యాడు. తలకు బలమైన రక్త గాయాలు కావడంతో 108లో నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరీక్షించి మృతిచెందినట్టు ధ్రువీకరించారు.సమాచారం తెలుసుకున్న కొవ్వూరు రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య సత్యశ్రీ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు రూరల్ ఎస్ఐసతీష్ తెలిపారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చిత్రంలో మాజీ మంత్రులు జవహర్, కొల్లు రవీంద్ర, ఉమా తదితరులు

మార్చిలోనే ఎన్నికలు

ఓటర్ వెరిఫికేషన్ శిక్షణలో మాజీ మంత్రులు

కోరుకొండ, జనవరి 24 : సార్వత్రిక ఎన్నికల సమ యం ఆసన్నమైందని..ఫిబ్రవరిలో నోటిఫికేషన్, మార్చిలో ఎన్నికలు జరగవచ్చని మాజీ మంత్రులు, జోనల్ ఇన్‌చార్జ్‌లు ప్రత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, కేఎస్ జవహర్ పిలుపునిచ్చా రు.కోరుకొండ శివారు బూరుగుపూడి గేటు వద్ద టీడీపీ కార్యాలయంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు సం బంధించి 5 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 35 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మదర్ లోర్ ఆఫ్ ఓటర్ వెరిఫికేషన్ శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. మాజీ మంత్రులు శిక్షణలో పాల్గొన్న 150 మంది ప్రతినిధులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయిల్లో ఏ విధంగా సమావేశాలు నిర్వహించాలి , బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ప్రజలందరికీ అర్థమవ్వాలి, ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశాలపై పలు సూచనలు చేశారు. దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ ఇన్‌చార్జ్ స్థాయి వరకు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. భవిష్యత్‌లో ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి అందుకు తగ్గ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. 35 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇప్పుడు శిక్షణ పొందుతున్న 150 మంది ప్రతినిధులు ఆయా గ్రామాల్లో బూత్, యూనిట్, క్లస్టర్‌లో సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు ఓటర్ వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు.సమావేశానికి ముందు పరిటాల రవి వర్ధంతి సందర్భంగా సమావేశంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడపా వీరబాబు, కంటే నాగ కేశవరావు, మాదబోయిన అప్పారావు, బుడ్డిగ వీర వెంకట సత్యనారాయణ,ఎంపీటీసీ పీతా శ్రీనుబాబు, కందుల రాయుడు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం రాజమహేంద్రవరం ఆర్టీసీ బస్టాండ్లలో డ్రైవర్స్ డే నిర్వహించారు. ఆర్టీసీ జిల్లా అధికారిణి షర్మిలా అశోక ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు గులాబీలు, చాక్లెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. - రాజమహేంద్రవరం అర్బన్

జగన్ పాలనలో దళితులకు రక్షణ లేదు

శానిటరీ ఇన్‌స్పెక్టర్ దంపతులను పరామర్శించిన టీడీపీ నాయకులు

- బాధితుడిపైనే కేసా?
- నిందితుడిని కఠినంగా శిక్షించాలి
- బాధితులకు అండగా ఉంటాం
- గంటి హరీష్‌మాధుర్, ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 24: జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండాపోయిందని అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంటి హరీష్ మాధుర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రి ఐసీయూలో ఉన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ కప్పల రజనీదేవిని చూశారు.ఆమె అపస్మారక స్థితిలో ఉండడంతో ఆరోగ్యపరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రజనీదేవి భర్త శానిటరీ ఇన్‌స్పెక్టర్ ధనరాజుతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తున్న ధనరాజు,రజనీదేవి దంపతులకు న్యాయం చేయాలన్నారు. నడిరోడ్డుపై రజనీదేవిపై దాడి చేస్తే స్పందించాల్సిన కమిషనర్ ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. దాడి చేసిన వ్యక్తిపై సెక్షన్ 307 పెట్టాలన్నారు. రజనీకి న్యాయం చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. రజనీదేవి, ధనరాజులపై దాడి జరిగితే ధనరాజుపైన కేసులు కట్టడం ఎంత వరకు న్యాయమన్నారు. అక్కడ నుంచే కమిషనర్ దినేష్ కుమార్, ప్రకాష్ నగర్ పోలీసులతో ఆదిరెడ్డి శ్రీనివాస్ ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం గంటి హరీష్ మాధుర్ బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.వారి వెంట కప్పల వెలుగుకుమారి, కోరుకొండ చిరంజీవి ,ధారా యేసురత్నం,పాము బాబూరావు, ప్రశాంతి ఉన్నారు. బుధవారం సాయంత్రం ఆసుపత్రికి వచ్చి కప్పల రజనీ దేవిని కమిషనర్ దినేష్ కుమార్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వినూత్న, కార్పొరేషన్ అధికారులు సిహెచ్ శ్రీనివాసరావు పరిశీలించారు. మేరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు.



ఐసీయూలో బాధితురాలి పరిస్థితిపై వైద్యులతో మాట్లాడుతున్న ఆదిరెడ్డి వాసు,గంటి హరీష్‌మాధుర్

ఎస్సీ ఎస్టీ కేసుగా మార్పు : డీఎస్పీ



రాజమహేంద్రవరం, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): చట్టా నికి ఎవ రూ అతీతులు కాదని.. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటివారైనా శిక్షార్హు లేనని సెంట్రల్‌జోన్ డీఎస్పీ విజ యపాల్ స్పష్టం చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పెద్దిరెడ్డి వెంకన్న మధ్య జరిగిన వివాదంలో పోలీసులు సరిగా స్పందించలేదని మీడి యాలో వస్తున్న కథనాలు అవాస్తవమన్నారు. ప్రభుత్వాస్పత్రి నుంచి సమాచారం వచ్చిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారన్నారు.ఎస్పీ జగదీశ్ ఆదేశాలతో కేసును ఎస్సీఎస్టీ కేసుగా మార్పు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసన

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆందోళన

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 24: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ,ఉపాధ్యాయులకు బాకీ ఉన్న రూ . 18వేల 96 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని , 30 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని, ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని ,పాత పెన్షన్ విధానం అమలు చేయాలనే డిమాండ్స్‌తో యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ఉద్యోగులు ఆందోళన చేశారు. కంబాలచెరువు నుంచి గోకవరం బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వరకు బుధవారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధ్యక్షుడు పి జయకర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పట్ల ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ వైఖరిని విడనాడకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ పాత పెన్సన్ విధానాన్ని పునరుద్ధరించేంత వరకు యూటీఎఫ్ పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సహాధ్యక్షురాలు ఎం.విజయగౌరి, కోశాధికారి ఈవీఎస్ఆర్ ప్రసాద్, కార్యదర్శులు ఎన్.రవిబాబు,రమేష్ బాబు, దయానిధి, రాజేశ్వరి, అనిత, రూపస్ రావు, ఎం.శ్రీనివాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసీపీ గుండాగిరీ

పెదపూడిలో జనసేన ప్రచార వాహనంపై వైసీపీ జులుం

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటూ వాహన అద్దాలు ధ్వంసం

తాళాలు లాగేసుకుని,వాహన పత్రాలు తీసుకువెళ్లిపోయిన వైసీపీ నేతలు



పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

(కాకినాడ,ఆంధ్రజ్యోతి) అనపర్తి నియోజకవర్గం పెదపూడిలో అధికార వైసీపీ నేతలు గుండాగిరీకి దిగారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలపై గ్రామగ్రామాన తిరుగుతూ ప్రచారం చేస్తున్న జనసేన ప్రచార వాహనంపై దాడికి తెగబడ్డారు. రాత్రి ఏడు తర్వాత గ్రామాల్లో తిరుగుతోందని, జగన్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారనే సాకుతో పెదపూడి మండలంలోని శహపురంలో వైసీపీ నేతలు వాహన అద్దాలు ధ్వంసం చేశారు. వాహనం తాళాలు లాగేసుకుని, జీపు రిజిస్ట్రేషన్, ప్రచార అనుమతి పత్రాలను లాక్కుపోయారు. దీంతో బుధవారం సాయంత్రం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీంతో జనసేన, టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. అదే సమయంలో అటువైపు వెళ్తున్న అనపర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సైతం వైసీపీ నేతల తీరుతో మండిపడుతూ ఆందోళనకు దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఒకానొక సమయంలో టీడీపీ,జనసేన నేతలపై పోలీసుల సమక్షంలో వైసీపీ నేతలు దాడి చేయడానికి పైకి రావడంతో అటువైపు నుంచి కూడా ప్రతిఘటన ఎదురైంది. ఈ నేపథ్యంలో శహపురంలో సాయంత్రం ఆరు వరకు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

దాడిచేసి..తాళాలు లాగేసి..

కాకినాడ జిల్లా పెదపూడి మండలం శహపురంలో సామర్లకోట మండలం మాధవ పట్నానికి చెందిన పన్నీరు వెంకటేశ్వరరావు, అతని కుమారుడు పన్నీరు శివన్నారాయణలు గత మూడు రోజులుగా జనసేన తరఫున ప్రచార రథంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. దీన్ని తట్టుకోలేక స్థానిక వైసీపీ నేతలు వాహనాన్ని రెండురోజులుగా అడ్డుకుంటున్నారు. తొలుత మంగళవారం మధ్యాహ్నం సమయంలో వైసీపీకి చెందిన బుద్దా శ్రీను జనసేన ప్రచారవాహనాన్ని అడ్డుకున్నారు. వైసీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ప్రచార వాహనాన్ని నడుపుతున్న వెంకటేశ్వరరావు అయన కుమారుడుని స్టేషన్‌కు తరలించారు. తీరా వాహనానికి అనుమతులు ఉండడంతో అదే రోజు రాత్రి వీరిద్దరిని పోలీసులు పంపేశారు. తిరిగి బుధవారం జనసేన ప్రచార వాహనం శహపురంలో ప్రచారం చేస్తోంది. దీంతో వైసీపీ నేత బుద్దా వెంకన్న, స్థానిక ఎంపీటీసీ భర్త చందళ్ల వెంకటరమణ, మరికొంతమంది కలిసి ప్రచార వాహనాన్ని అడ్డుకున్నారు. గ్రామంలోకి రావొద్దని హుకుం జారీ చేశారు. అనుమతులు ఉన్నాయని, కావాలంటే మీరు కూడా ప్రచారం చేసుకోండని జనసేన నేతలు అనడంతో వాహనంపై దాడి చేసి అద్దాలు పగలగొట్టారు. తాళాలు తీసుకుని వెళ్లిపోయారు. దీంతో జనసేన నేతలు ఆందోళనకు దిగారు. ఓ శుభ కార్యంలో పాల్గొనడానికి వచ్చిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అక్కడకు చేరుకుని వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని సీఐ,ఎస్ఐకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. కానీ పోలీసుల నుంచి స్పందన లేదు. దీంతో ఆందోళనకు దిగారు. దీంతో వైసీపీ నేతలు కూడా అక్కడకు చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య మాటామాట పెరిగింది. పక్కనే పోలీసులు ఉన్నా టీడీపీ, జనసేన శ్రేణులపైకి దాడికి వస్తున్న వైసీపీ నేతలను అడ్డుకోలేదు. కాకినాడ రూరల్ సీఐ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ క్రమంలో జనసేన వాహనంపై దాడికి దిగిన వైసీపీ నేతలపై కేసులు నమోదు చేయాలని టీడీపీ, జనసేన శ్రేణులు డిమాండ్ చేశాయి. దీంతో మళ్లీ ఓ సారి ఇరువర్గాలు వాగ్వాదానికి దిగడంతో పోలీసులు చెదరగొట్టారు. ప్రచార వాహనాన్ని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ వాహనానికి అనుమతులు ఉన్నా అడ్డుకోవడం వైసీపీ నిరంకుశ ధోరణికి అద్దం పడుతోందన్నారు. టీడీపీ, జనసేన కార్యకర్తలపై కేసులు పెట్టడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఎస్ఐ శోభన్ కుమార్ మాట్లాడుతూ జరిగిన సంఘటనపై ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రచార వాహనాన్ని స్టేషన్‌కు తరలించామన్నారు.



వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న నేతలు

వెంకన్న హుండీల ఆదాయం రూ.1.02 కోట్లు

ఆత్రేయపురం, జనవరి 24: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామికి రికార్డు స్థాయిలో ఆదాయం లభించింది. దేవదాయ శాఖ పర్యవేక్షణాధికారులు కె.విజయలక్ష్మి, ఎం.రాధాకృష్ణ, ఎస్.ప్రసాద్‌రాజు పర్యవేక్షణలో బుధవారం హుండీలను తెరిచి కానుకలను లెక్కించారు. 35 రోజులకు ప్రధాన హుండీల ద్వారా రూ.74,29,750, అన్నప్రసాద హుండీల ద్వారా రూ.28,48,913.. మొత్తం రూ.1,02,78,663 లభించినట్టు ఛైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. బంగారం 11 గ్రాములు, వెండి 739 గ్రాములు, వివిధ దేశాల కరెన్సీ లభించాయి. క్షేత్రపాలకుడు విశ్వేశ్వర స్వామి హుం డీల ద్వారా రూ.2,54,454 ఆదాయం లభించింది. లెక్కింపులో ఆలయ ధర్మకర్తలు, బ్యాంకు సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, అర్చకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాలువలోకి దూసుకుపోయిన ఎరువుల లారీ



అనపర్తి, జనవరి 24 : అనపర్తి మండలం కొప్పవరంలో ఎరువుల లోడుతో వచ్చిన లారీ కాకినాడ కెనాల్‌లోకి అదుపుతప్పి దూసుకుపోయింది. లారీ డ్రైవర్ అప్రమత్తం కావడంతో స్వల్పగాయాలతో బయటపడ్డాడు. లారీ డ్రైవర్ గోవిందు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సామర్లకోటలోని ఏపీ మార్క్‌ఫెడ్ నుంచి కొప్పవరం సొసైటీకి సుమారు 400 బస్తాల యూరియాతో లారీ గ్రామానికి చేరుకుంది. అయితే సొసైటీలో సరుకును అన్‌లోడ్ చేసేందుకు లారీ కాలువ గట్టు నుంచి మలుపు తిప్పుతున్న క్రమంలో అదుపు తప్పి కాకినాడ కాలువలోకి దూసుకుపోయింది. అప్రమత్తమైన డ్రైవర్ గోవిందు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. లారీ కాలువలో పడ్డ కొద్దిసేపటికే సుమారు 6.80 లక్షల యూరియా గంగపాలయ్యింది.

త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శిక్షణ

దివాన్‌చెరువు, జనవరి24 : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై శిక్షణ అందిస్తామని ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. సామాజిక ఇంజనీరింగ్ యాక్సెస్, యువత సాధికారత, ఉపాధి అనే అంశంపై నన్నయ విశ్వవిద్యాలయంలో బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని పూర్తిస్థాయిలో మన ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కరిక్యులమ్‌లో 30 శాతం నైపుణ్య కార్యక్రమాలు ఉన్నాయన్నారు. రీసోర్స్‌పర్సన్లుగా హాజరైన బెంగళూరులోని జేవీయర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రొఫెసర్ ఎస్.ఎం.కె.భట్ట, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ లోకానందరెడ్డి ఐరాల వివిధ విషయాలను వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, వర్క్‌షాప్ కన్వీనర్ ఆచార్య కె.శ్రీరమేష్, కోకన్వీనర్ పి.ఉమామహేశ్వరీదేవి, అధ్యాపకులు ఎన్.ఉదయభాస్కర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన రేవు శ్రీను



కె.గంగవరం, జనవరి 24: ఎన్నికల ముందు రామచంద్రపురం నియోజకవర్గంలో వైసీపీకి పెద్ద దెబ్బతగిలింది. మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణకు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు అత్యంత సన్నిహితుడైన బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను) బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబును హైదరాబాద్‌లో కలిశారు. నియోజకవర్గంలో గతంలో జరిగిన ఎన్నికల్లో తోట త్రిమూర్తులు విజయానికి విశేష కృషి చేసిన వ్యక్తుల్లో రేవు శ్రీను ఒకరు. ప్రస్తుత పరిస్థితుల్లో రామచంద్రపురం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా రేవు శ్రీను పోటీ చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. బుధవారం చంద్రబాబును కలవడంతో వాటికి మరింత బలం చేకూరాయి. శ్రీను మంచి ముహూర్తం చూసుకుని పార్టీలో చేరతారని ఆయన వర్గీయులు చెబుతున్నారు.

పోక్సో కేసులో యువకుడికి రెండున్నరేళ్ల జైలు

రాజమహేంద్రవరం, జనవరి 24(ఆంధ్రజ్యోతి), కాకినాడ క్రైం: పోక్సో కేసులో నేరం రుజువు కావడంతో నేరస్తుడికి కోర్టు శిక్ష విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన చింతపల్లి సుబ్బారావు రోజూ ఓ బాలిక వెంటపడి వేధించేవాడు. 2018 సెప్టెంబరు 17న ఆ బాలిక తన పెద్దమ్మ దుకాణం వద్ద ఉండగా ఆ యువకుడు చున్నీ పట్టుకు లాగాడు. దీనిపై పెద్దమ్మ నిలదీయగా ఆమెను కొట్టాడు. ఆమె ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నేరస్తుడికి రెండున్నరేళ్ల జైలు శిక్ష విధిస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. ఎస్పీ జగదీశ్ మాట్లాడుతూ విచారణలో ఉన్న కేసుల ప్రత్యేక పర్యవేక్షణ సత్ఫలితాలను ఇస్తోందన్నారు. ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది పితాని శ్రీనివాసరావు, ఏఎస్ఐ సీహెచ్ రామన్నదొర, అప్పటి ఎస్ఐ ఆర్.శివాజీ, సీఐ జీ.ఉమామహేశ్వరరావు, ఎస్ఐ కె.సతీశ్, హెచ్‌సీ ఎం.సత్యకుమార్, కానిస్టేబుల్ సతీశ్‌ని ఎస్పీ అభినందించారు.

రౌడీషీటర్‌కి రెండేళ్ల జైలు

పెండింగ్ కేసుల్లో నిందితుడిగా ఉన్న గుజ్జర్ల రామకృష్ణని అదుపులోకి తీసుకోవడానికి అతడి ఇంటికి 2022 మార్చి 2న ఎస్ఐ అప్పారావు, కానిస్టేబుల్ అశోక్ వెళ్లారు. పోలీసులతో రామకృష్ణ వాగ్వాదానికి దిగడంతో పాటు ఎస్ఐని ఎదురుబొంగుతో కొట్టి గాయపరిచాడు. రామకృష్ణని అదుపు చేయడానికి కానిస్టేబుల్ అశోక్ ప్రయత్నించగా ఆయనపై బటన్‌నైఫ్‌తో దాడి చేశాడు. నేరం రుజువు కావడంతో రామకృష్ణకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. పీపీ కోడి సతీష్‌నాయుడు, త్రీటౌన్ సీఐ వీరయ్యగౌడ్, అప్పటి ఎస్ఐ టి.శ్యాంసుందర్, హెచ్‌సీ ఎన్.వెంకటేశ్వరరావును ఎస్పీ జగదీశ్ అభినందించారు.

కాకినాడ చేరుకున్న వైఎస్ షర్మిల

నేడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ సమీక్షకు హాజరు



షర్మిలకు స్వాగతం పలుకుతున్న నేతలు

కాకినాడ సిటీ, జనవరి 24: ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశాల నిమిత్తం పర్యటనలు చేపట్టిన పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల బుధవారం రాత్రి కాకినాడలోని హోటల్ జీఆర్‌టీ గ్రాండ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు కాకినాడ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుకోటి పాండురంగారావు, ఏఐసీసీ కాకినాడ పార్లమెంట్ కోఆర్డినేటర్ కేబీఆర్ నాయుడు, ఏఐసీసీ సభ్యుడు మల్లిపూడి రాంబాబు, పీసీసీ ఉపాధ్యక్షుడు మట్టా ప్రసాద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటరమణ, కాకినాడ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల గాంధీరాజు, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ప్రసాదవర్మ, పీసీసీ సభ్యుడు కుక్కల పోతురాజు స్వాగతం పలికారు. విశాఖపట్నం నుంచి మధ్యాహ్నం రోడ్డు మార్గం గుండా బయలుదేరి కాకినాడ చేరుకున్నారు. రాత్రికి కాకినాడలో షర్మిల బస చేస్తారు. కాకినాడ, కోనసీమ, రాజమహేంద్రవరం జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో కాంగ్రెస్ నాయకులు గురువారం ఉదయం జీఆర్‌టీ వద్దకు చేరుకోనున్నారు. ఉదయం 9 గంటలకు అక్కడి నుంచి నాయకులు వెంట రాగా కాన్వాయ్‌గా బయలుదేరి కుళాయిచెరువు నూకాలమ్మ గుడి సెంటర్, జవహర్‌రోడ్, మెయిన్‌రోడ్, టౌన్ హాల్ మీదుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకుని విజిటర్స్ బుక్ లో సంతకం చేస్తారు. అనంతరం సూర్యకళా మందిరం సభా ప్రాంగణానికి చేరుకుని ఉదయం 10 నుంచి 12గంటల వరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఏలూరు బయలుదేరి వెళ్తారు. షర్మిల వెంట పీసీసీ మాజీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, ఏఐసీసీ కార్యదర్శి జేడీ శీలం ఉన్నారు.

లాన్ టెన్నిస్ పోటీల విజేత హరియాణా

కాకినాడ రూరల్, జనవరి 24: కాకినాడలో 5 రోజులపాటు నిర్వహించిన 67వ జాతీయస్థాయి బాలుర లాన్‌టెన్నిస్ పోటీలు బుధవారం మధ్యాహ్నం ముగిశాయి. 19 ఏళ్ల లోపు బాలురకు నిర్వహించిన ఈ పోటీల్లో 23 రాష్ట్రాల నుంచి 109 మంది క్రీడాకారులు పాల్గొనగా మొత్తం 154 మ్యాచ్‌లు జరిగాయని పాఠశాల విద్య జోన్-2 ఆర్జేడీ జి.నాగమణి తెలిపారు. పోటీలు కాకినాడ డీఎస్ఏ, డీమార్ట్ సమీపంలో గల స్మార్ట్‌సిటీ టెన్నిస్‌క్లబ్, ఎస్పీ కార్యాలయం వెనుక గల టెన్నిస్ మైదానంలోనూ జరిగాయన్నారు. వ్యక్తిగత విభాగంలో హరియాణా క్రీడాకారుడు అర్జున్‌రాఠీ ప్రథమ స్థానంలోనూ, తెలంగాణకు చెందిన వి.ధీరజ్ ద్వితీయ, గుజరాత్ క్రీడాకారుడు వహీన్‌పటేల్ తృతీయ, తెలంగాణకు చెందిన శాండిల్య నాలుగోస్థానంలోనూ నిలిచారు. టీమ్ విభాగంలో ప్రథమ స్థానంలో హరియాణా, ద్వితీయ స్థానంలో గుజరాత్, తృతీయ స్థానంలో మహారాష్ట్ర, నాలుగో స్థానంలో ఢిల్లీ జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల ముగింపోత్సవ, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, విశిష్ట అతిథిగా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ లాన్ టెన్నిస్ జాతీయ పరిశీలకులు రామిరెడ్డి, చీఫ్ రిఫరీ శ్రీకుమార్, కర్రి భామిరెడ్డి పాల్గొన్నారు. ఎస్‌జీఎఫ్ రాష్ట్ర ఛైర్మన్ జి.భానుమూర్తిరాజు, ఎస్‌జీఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి టీవీవీఎస్‌వీ ప్రసాద్ పోటీలను పర్యవేక్షించారు. కన్నబాబు మాట్లాడుతూ శారీరక, మానసిక ఎదుగుదలకు క్రీడలు సహకరిస్తాయన్నారు. అనంతరం విజేతలకు ట్రోఫీలను, ప్రతిభా పత్రాలను అందజేశారు. రాష్ట్ర టెన్నిస్ సంఘం కార్యదర్శి కుమార్, డీవైఈఓలు డేనియల్ రాజు, సుభద్ర, డీఎస్‌డీవో బి.శ్రీనివాస్‌కుమార్, ఎంఈవోలు రవి, ఏసుదాసు, శివప్రసాద్, పుల్లయ్య ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రంగారావు, పీఈటీలు రవిరాజు, బంగార్రాజు, నూకరాజు, శ్రీనివాస్, పట్టాభి, మాసరరావు, వెంకటేష్, త్రిపుల, భానుమతి, శ్రీనివాస్, సువర్చల, మేరీ విజయ, తులసి, సత్యగౌరి, శ్రీలక్ష్మి, శ్రీహరిరాజు, సూరిబాబు, హుస్సేన్, ప్రసాదరావు పర్యవేక్షించారు.

అనుమానాస్పద స్థితిలో ఇద్దరి మృతి



అనపర్తి, జనవరి 24 : అనపర్తి మండలం రామవరం శివారు రామదాసు పుంత రోడ్డులో రాయవరం వెళ్లే దారిలో రోడ్డు పక్కనే గుడిసె వేసుకుని జీవిస్తున్న జంట అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉండటం సంచలనంగా మారింది. అయితే వారు సంచార జీవనం సాగిస్తున్నారని, నాలుగేళ్లుగా సహజీవనం చేస్తున్నట్లు తెలిసింది. ఎస్ఐ రామారావు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామదాసు పుంత రోడ్డులో గుడిసె వేసుకుని సహజీవనం చేస్తున్న సూరిబాబు (35), మేడపాటి లక్ష్మి (45) బుధవారం ఉదయం మృతి చెంది ఉండటాన్ని గమనించి రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వారు సుమారు నాలుగేళ్లుగా సహజీవనం చేస్తున్నారని, ఎలుకలు పట్టుకుని జీవిస్తుంటారని నిత్యం మద్యం మత్తులో ఉంటారని స్థానికులు చెప్పారన్నారు. లక్ష్మి బంధువులు పెదపూడి మండలం గండ్రేడులో ఉన్నారని తెలియడంతో వారికి సమాచారం అందించామన్నారు. శవ పంచనామాలు నిర్వహించి అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశామని మృతదేహాలను అనపర్తి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని ఎస్ఐ రామారావు తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే విజయాలు

- స్వర్ణభారత్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ దీపావెంకట్
- పలువురు ప్రముఖులకు వివేకానంద పురస్కారాలు ప్రదానం



పురస్కారాలు అందుకున్న ప్రముఖులు

అనపర్తి, జనవరి 24 : ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగితే సాధించలేనిది ఏదీ లేదని, స్వామి వివేకానందుడు చెప్పిన మార్గాలను అనుసరించడం ద్వారా విజయం మన చెంతనే ఉంటుందని స్వర్ణ భారత్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె దీపావెంకట్ అన్నారు. అనపర్తిలోని శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద యువజనోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువజనోత్సవం సందర్భంగా అనపర్తిలోని వివేకానంద సెంటర్‌లో స్వామి వివేకానందుడి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ గాలిలోకి బెలూన్లను ఎగురవేసి యువజనోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దుప్పలపూడిలోని ఆర్‌వీఆర్ కన్వెన్షన్ హాలులో సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన యువ జనోత్సవంలో 2024 ఏడాదికి గాను ఆధ్యాత్మిక రంగంలో సేవలందిస్తున్న ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, వైద్య రంగంలో సేవలందిస్తున్న డాక్టర్ గోలి వెంకటరామారావు, న్యాయ రంగంలో సేవలందిస్తున్న హైకోర్టు న్యాయవాది నల్లమిల్లి శివారెడ్డిలకు స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలను, స్వర్ణ భారత్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ యిమ్మణ్ణి దీపా వెంకట్‌కు స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డులతో పాటు స్వామి ప్రతిమ, మెమెంటోలను ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా చాగంటి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి జీవితంలో ముందడుగు వేసేలా చైతన్య పరచడమే స్వామి వివేకానందుని లక్ష్యమని అన్నారు. దీపా వెంకట్ ప్రసంగిస్తూ సేవ చేయడం ద్వారా ఆత్మ సంతృప్తి లభిస్తుందని తన తండ్రి వెంకయ్య నాయుడి స్ఫూర్తితో ట్రస్టును ప్రారంభించి గ్రామీణ ప్రాంతాలలో యువతకు పలు అంశాలపై శిక్షణను అందిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా సమితి సేవలు అందించడమే కాకుండా వివేకానందుని భావజాలాన్ని యువతలోకి తీసుకువెళ్లేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. స్వామీజీ మాట్లాడుతూ దేశ నిర్మాణానికి మూల స్తంభాలు వంటి యువతలో ఉత్సాహం నింపడమే స్వామీజీ లక్ష్యంగా జీవించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, సత్తి లక్ష్మణరెడ్డి, మేడపాటి రామలింగారెడ్డి, చింతా గోపీకృష్ణారెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యుడు దుర్గాప్రసాద్, సమితి ప్రతినిధులు సత్తి బులితమ్ము, తేతల సుందరరామారెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

కేంద్ర సహాయ మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్



ఆరోగ్య కార్యక్రమాలపై ఆరా తీస్తున్న కేంద్ర మంత్రి

దివాన్‌చెరువు, జనవరి 24 : కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ అన్నారు. రాజమహేంద్రవరం లాలాచెరువు హౌసింగ్ బోర్డులోని హెల్త్‌క్లినిక్‌ను కేంద్ర మంత్రి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ పరిధిలో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం ద్వారా అందజేస్తున్న వివిధ ఆరోగ్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న వైద్య సేవలు, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యపరంగా తీసుకుంటున్న చర్యలకు ఎంతో దోహదం చేస్తాయన్నారు. జగనన్న కంటి వెలుగు లబ్ధిదారునికి కంటి అద్దాలు అందించారు. పీహెచ్‌సీ ద్వారా అందజేస్తున్న సేవలను నిక్షిప్తం చేయడం ద్వారా ఫాలోఅప్ వైద్యసేవలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేపట్టి ప్రజల వద్దకే వైద్యసేవలు వెళుతున్నాయన్నారు. అనంతరం టీబీ బాధితునికి నిక్షయ మిత్రా కిట్లను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సి.యశ్వంత కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎం.సనత్ కుమారి, జిల్లా క్షయ నివా రణాధికారి డాక్టర్ వసుంధర, పాలచర్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ బెనడిక్ట్, డాక్టర్ శ్రీరాణి, బీజేపీ నాయకులు సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

నాటకాలను బతికించుకోవాలి



కొత్త పరిమళంలో సన్నివేశం

పెద్దాపురం, జనవరి 24: నాటక రంగాన్ని బతికించుకోవాల్సిన అవసరం నేటి సమాజంపై ఎంతైనా ఉందని ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు అన్నారు. మండలంలోని చంద్రమాంపల్లి గ్రామంలో స్నేహ ఆర్ట్స్ నాటక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల రాష్ట్ర స్థాయి నాటికల పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంచి సమాజాన్ని నిర్మించుకోవడానికి కళలు, నాటకాలు ఎంతో దోహదపడతాయన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడు గోపు నారాయణమూర్తి, కురుమెళల లోవరాజు మాట్లాడుతూ మానవతా విలువలకు ప్రతిరూపమే నాటకాలన్నారు. ద్వేషం అనేది మనిషికైనా, దేశానికైనా ప్రమాదమే అనే సందేశంతో సాగిన కొత్త పరిమళం నాటిక ఎంతగానో ఆకట్టుకుంది. ఈ నాటికకు కాండ్రేగుల శ్రీనివాసరావు రచన చేయగా కేవీఎల్ స్వామి నాటకీకరణ చేశారు. ఎం.హేమాపట్నాయక్ దర్శకత్వం వహించారు. శర్వాణీ గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం బోరివంక (శ్రీకాకుళం జిల్లా)కు చెందిన నటులు ఈ ప్రదర్శన ఇచ్చారు. రెండో ప్రదర్శనగా నిశ్శబ్దమా నీ ఖరీదెంత నాటిక ఎంతగానో ఆకట్టుకుంది. మేధావుల నిశ్శబ్దం జాతికి ఎంతో ప్రమాదమనే అంశంతో ఈ నాటిక సాగింది. తెలుగు కళా సమితి (విశాఖపట్నం) ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన నిర్వహించగా ఈ నాటికకు రచన పీటీ మాధవ్, పర్యవేక్షణ కువైట్ స్వామి, దర్శకత్వం కృష్ణప్రసాద్ వహించారు. కార్యక్రమంలో స్నేహ ఆర్ట్స్ అధ్యక్షుడు గొందేసి రాజా, సీఎస్ఆర్ మూర్తి, ఇంధన బ్రహ్మానందం, రవీంద్ర, కేదార నాగు, మంతెన సత్తిబాబు, పాలని సత్తిబాబు, పాపేశ్వరరావు పాల్గొన్నారు.

29న రాజమహేంద్రవరంలో 'రా కదలిరా' సభ

హాజరుకానున్న చంద్రబాబు

రాజమహేంద్రవరం, జనవరి24(ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 29వ తేదీన రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో జరిగే తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా బహిరంగ సభలో పాల్గొననున్నారు. వాస్తవానికి ఈ సభను ఈ నెల 27న నల్లజర్ల మండలం దూబచర్లలో నిర్వహించాల్సి ఉంది. కానీ జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొనడానికి దూరం అవుతుందనే కారణంతో రాజమహేంద్రవరానికి మార్పు చేశారు. ఫోర్త్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డుకు దగ్గరలో కొంతమూరు, కోలమూరు ప్రాంతాల్లో సభా స్థలం కోసం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి బుధవారం పరిశీలించారు. 26న నారా భువనేశ్వరి బిక్కవోలులోనూ, నిడదవోలులోనూ "నిజం గెలవాలి" అనే కార్యక్రమంలో పాల్గొంటున్న విషయం తెలిసిందే.

ఆదివాసీ వ్యతిరేక చర్యలను ప్రభుత్వం మానుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న వక్త

రాజమహేంద్రవరంరూరల్, జనవరి 24: ఆదివాసీ వ్యతిరేక చర్యలను ప్రభుత్వం వెంటనే మానుకోవాలని రైతుకూలీ సంఘం, ఏజెన్సీ గిరిజన సంఘం గౌరవ అధ్యక్షుడు ఎల్లా రామిరెడ్డి అన్నారు. రూరల్ మండలం ధవళేశ్వరంలోని ఓ కమ్యూనిటీ హాలులో పోలవరం నిర్వాసితుల సంఘీభావ సదస్సు ఎల్లా రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవిలో సంపదను అడవిని, చెట్లను, అన్నిటిని కాపాడేది ఆదివాసులే అన్నారు. అటువంటి ఆదివాసీలను అడవి నుంచి వెళ్ల గొట్టే కుట్రలు చేయడం దారుణమన్నారు. పోలవరం నిర్వాసితుల పునరావాసానికి కేంద్రం పూర్తి బాధ్యత వహించాలని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణకుమార్ స్పష్టం చేశారు. ఆదివాసీల లీగల్‌సెల్ కన్వీనర్ పల్లా త్రినాథ్ మాట్లాడుతూ ఆదివాసీలు ధర్మమైన డిమాండ్లు అడుగుతున్నారని, వారికి భూమికి భూమి, మెరుగైన పునరావాసం కల్పించడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అన్నారు. రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ ఝాన్సీ మాట్లాడుతూ 2017లో కొండమొదలు గిరిజనులతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీని నిర్వాసితులందరికీ వర్తింపచేయాలన్నారు. పునరావాస కాలనీలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని, 426 ఎకరాల భూమికి భూమిని పునరావాస కేంద్రంలో కల్పించాలని డిమాండ్ చేశారు. దేవీపట్నం, కురుపల్లి నిర్మాణంలో జరుగుతున్న పనులను సరిచేసి వెంటనే కాలనీల నిర్మాణం చేయాలని ఏలూరు జిల్లాలో తెల్లవారు చేగుంటపల్లి గ్రామాలకు భూమికి భూమి ఇవ్వాలని రాష్ట్ర కార్యదర్శి ఎం ఎస్ నాగరాజు అన్నారు.

నేపాల కాయలు తిని చిన్నారులకు అస్వస్థత



ఏలూరు క్రైం/నల్లజర్ల, జనవరి 24 : బేరన్ పొగాకు కొట్టే పనులకు వలస కూలీలుగా వచ్చిన వారి పిల్లలు నేపాల చెట్టు కాయలు తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. గుంటూరు జిల్లా, పల్నాడు జిల్లా ప్రాంతాలకు చెందిన 22 మంది వలస కూలీలు నల్లజర్ల మండలం పోతవరం గ్రామంలోని పొగాకు రైతుల బేరన్ పొగాకు కొట్టే పనుల కోసం 12 రోజుల క్రితం వచ్చారు. వారితో పాటు 11 మంది పిల్లలు కూడా వచ్చారు. పెద్దలు పనికి వెళ్లిన సమయంలో బుధవారం మధ్యాహ్నం పిల్లలు మకాం సమీపంలోని నేపాల చెట్ల కాయలను తిని ఎనిమిది మంది వాంతులు చేసుకున్నారు. తల్లిదండ్రులు వారిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా ఏలూరు ప్రభుత్వాసుపత్రి ఆర్ఎంవో ప్రసాదరెడ్డి, చిన్నపిల్లల వైద్య చికిత్స విభాగం హెచ్ఓడీ డాక్టర్ ఎ.దీపక్‌కుమార్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు చెప్పారు.

తూర్పుగోదావరి
• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి
• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

ఏజెన్సీ సమాచారం

చెట్లు నరుక్కుపోతుంటే ఏం చేస్తున్నారు

అధికారులపై ఎంపీపీ అసహనం

వై.రామవరం, జనవరి 24: గిరిజనులను మభ్యపెట్టి దళారులు మామిడి, టేకుచెట్లు తదితర అటవీ సంపద నరుక్కుపోతుంటే అటవీశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని మారు మూల గ్రామాలకు రోడ్లు వేస్తుంటే మాత్రం రిజర్వ్ ఫారెస్ట్ అంటూ అనుమతులు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల పరిషత్ అధ్యక్షుడు అడబాల ఆనంద రావు అటవీశాఖ పనితీరుపై మండిపడ్డారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వై.రామవరం నుంచి గుర్తేడు వరకు తారురోడ్డు మంజూరై ఏళ్లు గడుస్తున్నా ఫారెస్ట్ క్లియరెన్స్ లేదంటూ రోడ్ల నిర్మాణం నిలిపివేశారని అది ఎప్పుడు పూర్తవుతుందని ప్రశ్నించగా ఇంకా పెండింగ్‌లో ఉందని అటవీశాఖ సిబ్బంది బదులివ్వడంతో ఎంపీపీ ఆనందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు చెందిన చెట్లే కాకుండా అడవిలో ఉన్న చెట్లన్నీ నరికి పారేసుకుంటూ పోతుంటే అటవీశాఖ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రోడ్లు వేసేందుకు మాత్రం ఎందుకు అడ్డంకులు కల్పిస్తున్నారని దుయ్యబట్టారు. సమావేశంలో టీడీపీ సభ్యుడు కరప వెంకటరమణ మాట్లాడుతూ బీసీ కులస్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్నారు. వలసదారులు మాత్రం కొంతమంది అండదండలతో సర్టిఫికెట్లను వెంటనే పొందుతున్నారన్నారు. ఈ విషయం అధికారులకు, ఎంపీపీకి కూడా తెలుసని సభలో మాట్లాడటంతో ఎంపీపీ ఆనందరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి స్పందించారు. దీంతో వారి ముగ్గురి మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. సభలో పలు శాఖలకు సంబంధించిన సమస్యలపై చర్చలు సాగాయి. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో యాదిగిరేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ జ్యోతిరెడ్డి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి


పనులపై ఆరా తీస్తున్న పీవో

వై.రామవరం, జనవరి 24: ఏజెన్సీలో నూతన భవనాల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే సంబంధిత అధికారులకు సూచించారు. పి.ఎర్రగొండ ఏకలవ్య పాఠశాలలో సిబ్బందికి సంబంధించిన పోస్టల్స్ భవన నిర్మాణాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాలలో క్వార్టర్స్ లేక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, దీంతో ఆరు భవనాలకు ప్రతిపాదనలు పంపి మంజూరు చేసినట్లు పీవో తెలిపారు. తరగతి గదులు, స్టోర్ రూమ్‌లను పరిశీలించారు. అనంతరం వై.రామవరం సామాజిక ఆరోగ్య కేంద్రం, అడ్డతీగల మండలం జిక్కిలపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి రోగులకు అందే వైద్యసేవలపై ఆరా తీశారు. పీవో వెంట గిరిజన సంక్షేమశాఖ ఈఈ డేవిడ్‌రాజ్, డీఈ నాగరాజు, ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

చింతూరు, జనవరి 24: ఆదివాసీల భూములను కబ్జా చేసిన గిరిజనేతరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బాధితులతో కలిసి చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్యకు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ఎదుట నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ ఎటపాక మండలం, లింగాలపల్లి పరిధిలో 80 ఎకరాల ఆదివాసీ భూములను గిరిజనేతరులు కొందరు కబ్జా చేశారన్నారు. ఆ భూమిని పోలవరం భూసేకరణలో భాగంగా సర్వే చేయించుకుని పరిహారం పొందే కుట్ర జరుగుతోందన్నారు. కొంతమంది అధికారులు కూడా కబ్జాదారులకు అనుకూలంగా ఉన్నారన్నారు. ఐటీడీఏ పీవో తక్షణమే సర్వే జరిపించి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

బాలికా దినోత్సవ కార్యక్రమాలు

వరరామచంద్రాపురం, జనవరి 24: జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని వీఆర్ పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వేడుకలు నిర్వహించారు. పాఠశాల నుంచి వీఆర్‌పురం రాజీవ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు భారతి, శ్యామల, వరలక్ష్మి, సుబ్బమ్మ పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యుడిని కలిసిన ఆర్పీ పట్నాయక్

చింతూరు, జనవరి 24 : ప్రముఖ నటుడు, సినీ గేయ రచయిత ఆర్పీ పట్నాయక్ బుధవారం చింతూరు వచ్చారు. ఆయుర్వేద వైద్య నిపుణుడు జమాల్‌ఖాన్‌ను సంప్రదించారు. అనంతరం పట్నాయక్ తన కుటుంబంలో ఓ వ్యక్తికి ఉన్న ఆరోగ్య సమస్యను జమాల్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లారు. జమాల్‌ఖాన్ సూచన మేరకు ఆయుర్వేద మందులు తీసుకున్నారు.

ఆశ్రమంలో వైద్య శిబిరం

అడ్డతీగల, జనవరి 24: అడ్డతీగల వనవాసీ కల్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో స్థానిక అల్లూరి సీతారామరాజు వసతి గృహంలో బుధవారం ఆక్యుపెషర్ వికాస్ సంఘటన్ పుణెకు చెందిన థెరపిస్ట్ శ్రీరామ్ ఆక్యుపెషర్ చికిత్సా విధానంలో సుమారు 200 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ ప్రాంత ప్రకల్ప ప్రముఖ్ శ్రీరామ నారాయణ, వనవాసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భూములకు పట్టాలు ఇవ్వాలి

అడ్డతీగల, జనవరి 24: సీపీఐఎంఎల్ వినోద్ మిశ్రా అనుబంధ సంస్థ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గత 30 సంవత్సరాల కాలం నుంచి గిరిజనుల సాగులో ఉన్న 59 కొత్తూరుపాడు, జే.అన్నవరం, పడిమతడిక, వీరభద్రపురం ఆర్ఎఫ్, ఎ.తిమ్మాపురం బీట్ సెక్షన్ కంపార్ట్‌మెంట్‌లో భూములకు టెక్నికల్ సాకు చూపి అధికారులు పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని సంఘం కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు కోరారు.

గంజాయి పట్టివేత

మోతుగూడెం, జనవరి 24: చింతూరు మండలం మోతుగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా షిఫ్ట్ డిజైర్‌లో 40 కిలోలు, స్కోడా కారులో 40 కిలోలు గంజాయి తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. హైదరాబాద్ పటాన్ చెరువుకు చెందిన అహ్మద్ ఆలీని పట్టుకోగా మరో వ్యక్తి పరారయ్యాడు. వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ మంగంపాడు గ్రామ శివారు నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిని రంపచోడవరం కోర్టుకు హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు. గంజాయి విలువ రూ.4 లక్షలు ఉంటుందని ఎస్ఐ బి.గోపాలరావు తెలిపారు.

జీవో నెం.3 పునరుద్ధరించాలి

రంపచోడవరం, జనవరి 24: ఏజెన్సీలో జీవో నెం.3ని పునరుద్ధరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గిరిజనులకు విద్య మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో గిరిజనులతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని, కానీ ఏజెన్సీ ప్రాంతంలో నివసించే గిరిజనేతరుల కుట్ర వల్ల సదరు జీవో మరుగున పడిందన్నారు. గిరిజనుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని జీవో నెం.3ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కరుణవిలాస్, కె.ఆదిరెడ్డి, బి.మంగిరెడ్డి, కె.సూరిబాబు, సీహెచ్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో యూపీఐ సేవలు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 24 : ఆర్టీసీ బస్టాండ్లలోని ఓపీఆర్ఎస్ కౌంటర్లలో బుధవారం నుంచి యూపీఐ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని ఆర్టీసీ రాజమహేంద్రవరం డిపో మేనేజర్ షేక్ షబ్బాం తెలిపారు. ప్రయాణికులు టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకునే సమయంలో పేటీఎం, ఫోన్, గూగుల్‌పే, ఫోన్ పే వంటివి వినియోగించి నగదు రహిత లావాదేవీలు చేయవచ్చని, అలాగే ఓపీఆర్ఎస్ కౌంటర్ల వద్ద క్యూఆర్ కోడ్ పేమెంట్స్ కూడా అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చంద్రబాబుతోనే ప్రజలకు సామాజిక న్యాయం

● భవిష్యత్‌కు గ్యారెంటీలో టీడీపీ -జనసేన నేతలు


భవిష్యత్‌కు గ్యారెంటీలో టీడీపీ నేత ఆదిరెడ్డి, జనసేన నేత అనుశ్రీ

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 24: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌చార్జ్ అత్తి సత్యనారాయణ అన్నారు. రాజమహేంద్రవరం 9వ డివిజన్‌లో టీడీపీ-జనసేన కూటమి నేతృత్వంలో తెలుగు మహిళా నగర అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ ఆధ్వర్యంలో బుధవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జనసేన నగర అధ్యక్షుడు వై శ్రీనులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు.

వైఎస్సార్ ఆసరా రూ. 6,395 కోట్లు

● మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ


చెక్కును అందజేస్తున్న మంత్రి వేణు, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు

కడియం, జనవరి 24: రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ ఆసరా కింద 4వ విడతలో 7,98,398 గ్రూపుల్లోని 79 లక్షల మంది సభ్యులకు రూ.6,395కోట్లు అందించామని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. బుధవారం కడియం ఉన్నత పాఠశాల ఆవరణలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వేణు మాట్లాడుతూ పేద మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు, మహిళల ఆర్థికాభివృద్ధికి ఆసరాగా సీఎం జగన్ ప్రభుత్వం ఆర్థిక భరోసాను కల్పిస్తుందన్నారు. కడియం మండలంలో నాలుగో విడతలో రూ.11 కోట్ల 5లక్షల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. దీంతో నాలుగు విడతలుగా మండలంలో 1,538 స్వయం సహాయక సంఘాలలో ని గ్రూపులోని 15,123 మంది సభ్యులకు రూ.44 కోట్ల 23లక్షలు వైఎస్సార్ ఆసరా ద్వారా అందించామన్నారు. 4 విడతల్లో కడియం మండలానికి రూ.11 కోట్ల 5 లక్షలు రుణమాఫీ చేశామన్నారు.రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, వైసీపీ మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్రస్టాలిన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, సాపిరెడ్డి సూరిబాబు, తాడాల చక్రవర్తి, దొంతంశెట్టి వీరభద్రయ్య, తిరుమలశెట్టి శ్రీను, ఎంపీడీవో కె.రత్నకుమారి, డీపీఎం వై.జనార్ధనరావు, ఏరియా కోఆర్డినేటర్ బి.అప్పలకొండ పాల్గొన్నారు.

'పేదలకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలి'

రాజానగరం, జనవరి 24 : పేద ప్రజలకు ఉపాధి కల్పించి, వలస కూలీలను అరికట్టే దిశగా ప్రభుత్వం కృషి చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్‌నాయుడు డిమాండ్ చేశారు. ఏఐకెఎంఎస్ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు జనిపల్లి సత్తి బాబు అధ్యక్షతన రాజానగరంలోని డివిజన్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఆ సందర్భంగా పలువురు మాట్లాడు తూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఉపాధి లేకపోవడంవల్ల దూరప్రాంతాలకు వలసపోతున్నారని, దీనిని అరికట్టి వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు ల్యాండ్ సీలింగ్ భూములు పేదల దగ్గర ఉన్న అన్నిరకాల భూములను వైఎ స్సార్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ భూములుగా మార్చేసిందని, దీనికి వ్యతిరేకంగా పేద ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐకెఎంఎస్ డివిజన్ కార్యాలయం నుంచి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వరకు ప్రదర్శన చేపట్టారు. 26న ఆల్ ఇండియా కిసాన్ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 5న రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో జరిగిన సమావేశంలో ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మండల సోమన్న, దొర, ఐఎఫ్టీయు రాష్ట్ర నాయకులు కె.జోజి, సభ్యులు పాల్గొన్నారు.

నూరుశాతం పిల్లలు మధ్యాహ్న భోజనం తీసుకోవాలి

● డీఈవో అబ్రహాం


బిక్కవోలు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న డీఈవో అబ్రహాం

బిక్కవోలు, జనవరి 24: పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులందరూ నూరుశాతం మధ్యాహ్న భోజనం తీసుకునేలా చూడాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహాం సూచించారు. బిక్కవోలు ఉన్నత పాఠశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులు ట్యాబ్‌లు వినియోగిస్తున్న తీరును, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి తగు సూచనలుచేశారు. ఈయనవెంట హెచ్ఎం వీరప్రభాకరరావు ఉన్నారు.

వైసీపీ నుంచి జనసేనలోకి భారీ చేరికలు

కోరుకొండ, జనవరి 24: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆశయాలు ఆ పార్టీ ఇన్‌చార్జ్ బత్తుల బలరామకృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి కోరుకొండ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వైసీపీ నాయకులు తాటికొండ శ్రీను, 8వ వార్డు వైసీపీ మెంబర్ తాటికొండ బుజ్జిఆధ్వర్యంలో సుమారు 200 మంది యువకులు జనసేనలో చేరినట్లు బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. వీరందరికీ బత్తుల బలరామకృష్ణ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ బదిరెడ్డి దొర, కోర్పు బుజ్జి, కటకంచలం తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 14 వరకు ఆర్టీసీ భద్రతా వారోత్సవాలు

గోకవరం, జనవరి 24: స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో ఈనెల 15వ తేదీన ప్రారంభమైన ఆర్టీసీ భద్రతా వారోత్సవాలు ఫిబ్రవరి 14వరకు నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ యు.రామన్నదొర తెలిపారు. భద్రతా వారోత్సవాల్లో భాగంగా డిపో ప్రాంగణంలో బుధవారం జరిగిన డ్రైవర్స్ డే కార్యక్రమంలో డీఎం రామన్నదొర పాల్గొని కేక్ కట్‌చేసి డ్రైవర్లకు స్వీట్లు, గులాబీలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.అప్పారావు, ఎంప్లాయిస్, నేషనల్ మ జ్దూర్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

క్లస్టర్ ఇన్‌చార్జ్ వీరబాబుకు మాజీ మంత్రుల అభినందన

కోరుకొండ, జనవరి 24: తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం క్లస్టర్ ఇన్‌చార్జ్‌గా పని చేస్తున్న అడపా వీరబాబును మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, కేఎస్ జవహర్‌లు ఘనంగా సత్కరించారు. టీడీపీ జోన్2 పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని వందశాతం పూర్తి చేసినందుకు పార్టీ తరుపున ఆయన ఘనంగా సత్కరించారు. రాజమహేంద్రవరంపార్లమెంట్ పరిధిలో వీరబాబు క్లస్టర్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. 35 నియోజకవర్గాల్లో పని చేస్తున్న క్లస్టర్ ఇన్‌చార్జ్‌లను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కమిటీలో మార్గాని



కడియం, జనవరి 24: తెలుగుదేశం పార్టీ బీసీసెల్ రాష్ట్ర కమిటీలో రాజమహేంద్రవరం పార్లమెంట్‌లో కడియం మండలం కడియపులంక గ్రామానికి చెందిన గౌతమీ నర్సరీ రైతు మార్గాని వీరబాబు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కమిటీ (అదనం) నియమించారు. ఈ రాష్ట్ర కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా మార్గాని వీరబాబును నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఇదిలావుండగా మార్గాని వీరబాబు, టీడీపీ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణకు సోదరుడు. మచిలీపట్నం మా జీ ఎంపీ కొనగళ్ల నారాయణ రావుకు వియ్యంకులు అవుతారు. ఈ సందర్భంగా వీరబాబును పలువురు అభినందించారు.

దళితుల భూముల్లో అక్రమ గ్రావెల్ తవ్వకాలు

● తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన పర్యావరణ ప్రేమికుడు సురేష్

సీతానగరం, జనవరి 24: దళితు లకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూములలో అక్రమంగా వైసీపీ నాయకులు గ్రావెల్ తవ్వకాలు చేపట్టారని ఆరోపిస్తూ చినకొండేపూడి గ్రామానికి చెంది న పర్యావరణ ప్రేమికుడు నకుల సురేష్ బుధవారం సీతానగరం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఫిర్యాదు సారాంశం సీతానగరం మండలం నల్లగొండ గ్రామానికి చెందిన సర్వే నెంబరు 241/3రు లో గల భూములు దళితులకు డి పట్టాలుగా ఇచ్చారు. ఈ భూములను అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ఆ భూముల నుంచి అను మతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు జరిపి అమ్మకాలు జరుపుకుంటూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారని కనీసం దళితులకు 1శాతం కూడా ఇవ్వడం లేదన్నారు. పట్టా భూములు కొనుగోలు అమ్మకాలకు వీలుగా ప్రస్తుత ప్రభుత్వం జీవో విడుదల చేస్తుందన్న నమ్మకంతో అతి చవకగా దళితుల నుంచి భూములు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని, చర్యలు తీసుకోని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పేర్కొన్నారు.

ప్రతిభను చాటిచెప్పేందుకే ఆడుదాం ఆంధ్ర

● ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

దివాన్‌చెరువు, జనవరి 24: గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పడానికే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారని రాజా నగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహ దం చేస్తాయన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తేజ్‌భరత్ మాట్లాడుతూ ఈ ఆడుదాం ఆంధ్ర పోటీలలో ప్రతీఒక్కరూ చక్కటిప్రతిభను ప్రదర్శించాలన్నారు. ప్రతిభకనబ రచిన క్రీడా కారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని చెప్పారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ జీవితంలో గెలుపు ఓటములు సహజమన్నారు. తొలుత జాతీయగీతం ఆలపించి గాలిలోకి బెలూన్లు వదలి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్, రాజమహేంద్రవరం ఆర్డీవో ఏ.చైత్రవర్షిణి, తహసీల్దారు పవన్‌కుమార్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, వైసీపీ నాయకులు మండారపు వీర్రాజు, ప్రగడ చక్రి, ఆకుల శ్రీను నాగవరపు త్రిమూర్తులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యపై విద్యార్థులకు అవగాహన

రంగంపేట, జనవరి, 24 : రంగంపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ అధ్యక్షతన ఆచార్య ఎన్.జీ.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల కళాశాలకు చెందిన రావెస్ విద్యార్థినులు బుధవారం జాతీయ సేవా పథకంలో భాగంగా గ్రామంలో ఉన్న హైస్కూల్‌కు వెళ్లి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రాజెక్టు అధికారిణి సంధ్యారాణి, స్టూడెంట్స్ ఇన్‌చార్జ్ సువర్ణలత వ్యవసాయం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులకు వినోదాత్మక ఆటలైన క్విజ్, మ్యూజిక్ చైర్స్, పరుగు పందాల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినులు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాలు రికవరీ

కడియం, జనవరి 24: కడియపులంక గ్రామానికి చెందిన పుల్లా పెదసత్యనారాయణ ఇంటి ఆల్మారాలో పెట్టిన 20.5 కాసుల 9 బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని బాధితుడు పెదసత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 22వ పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు. పోలీసులకు అనుమానం రావడంతో ఫిర్యాదుదారుని ఇంటిలో 20 ఏళ్లుగా పనిచేస్తున్న బుర్రిలంక గ్రామానికి చెందిన పి.బాబిని అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. సుమారు రెండేళ్ల నుంచి 9 బంగారు ఆభరణాలను దఫదఫాలుగా దొంగిలించినట్లు వాటిలో నెమలి ఆకారంలో ఉన్న బ్రాస్లెటు, ఒక నల్లపూసల తాడును తనవద్ద ఉంచుకుని మిగిలిన వాటిని వివిధ బ్యాంకుల్లో తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్నట్లు బాబి తెలిపినట్లు పోలీసులు చెప్పారు. అతనివద్ద నుంచి నెమలి ఆకారంలో ఉన్న బ్రాస్లెటు, ఒక నల్లపూసల తాడును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బంగారు ఆభరణాల రికవరీలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ తిలక్, సిబ్బంది సురేష్‌బాబు, రవికుమార్, భీమారావు, కుమార్‌లను డీఎస్పీ కె.శ్రీనివాసులు అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజానగరం, జనవరి 24 : రాజానగరం, దివాన్‌చెరువు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాల్లో నేడు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ బుధవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. దివాన్‌చెరువు సబ్ స్టేషన్‌లో పరిధిలోని వార్షిక మరమ్మతుల్లో భాగంగా 33/11 కేవీ ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంద న్నారు. దీని ప్రభావంతో దివాన్‌చెరువు, పాలచర్ల, శ్రీరాంపురం గ్రామాలకు, వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

రాజానగరం సబ్ స్టేషన్ పరిధిలో..

రాజానగరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మత్తుల్లో భాగంగా నేడు 33/11 కేవీ ఫీడర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. దీని ప్రభావంతో రాజానగరం, తూర్పుగోన గూడెం, పల్లకడియం, రామస్వామిపేట, ఎస్టీ రాజాపురం, ధ్యానజగతి ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, ఆయా ప్రాంతాల్లోని వినియోగదారులంతా సహకరించాలని వర్మ ప్రకటనలో కోరారు.

స్వామి వివేకానంద పురస్కార గ్రహీతకు సత్కారం

● హైకోర్టు న్యాయవాది శివారెడ్డికి ఘన సత్కారం

అనపర్తి, జనవరి 24 : అనపర్తిలోని శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన స్వామీ వివేకానంద యువజనోత్సవంలో స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారం 2024 అందుకున్న అనపర్తి మండలం రామవరం గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది నల్లమిల్లి శివారెడ్డిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానంలో న్యాయం కోసం ఎదురుచూసే అనేక మంది పేదలకు న్యాయ సేవలు అందించిన ఘనత శివారెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా శివారెడ్డిని సత్కరించిన వారిలో టీడీపీ నాయకులు సిరసపల్లి నాగేశ్వరరావు, సత్తి దేవదానరెడ్డి, తేనెల శ్రీనివాస్, చింతా సురేష్‌రెడ్డి, జివి, రామచంద్రపురం ప్రసన్న విఘ్నేశ్వర సంస్థల అదినేత సత్తి వెంకటరెడ్డి, వైసీపీ రాష్ట్ర రైతు నాయకుడు కొవ్వూరి త్రినాదరెడ్డి, తదితరులు ఉన్నారు.


స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారం అందుకున్న హైకోర్టు న్యాయవాది శివారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి తదితరులు

నారా భువనేశ్వరికి ఘన స్వాగతం


భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న ఆదిరెడ్డి శ్రీనివాస్ ,గంటి హరీష్ ,జ్యోతుల నవీన్

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 24: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి మధురపూడి ఎయిర్‌పోర్టులో ఆ పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. "నిజం గెలవాలి" కార్యక్రమం కోసం బుధవారం ఆమె వచ్చారు. ఆమెకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, టీడీపీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు కేఎస్ జవహర్, గంటి హరిష్ మాధుర్, జ్యోతుల నవీన్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

లైసెన్సు లేకుండా వాహనాలు నడపొద్దు : డీటీవో

రాజమహేంద్రవరం, జనవరి 24(ఆంధ్రజ్యోతి): లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని.. కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా అధికారి కేవీ కృష్ణారావు హెచ్చరించారు.35వ రహదారి భద్రతా మాసో త్సవాల సందర్భంగా శ్రీగౌతమి స్కూల్‌లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లైసెన్సుతో పాటు రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు.

'గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నేరం'

రాజమహేంద్రవరం, జనవరి 24(ఆంధ్రజ్యోతి): గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమని డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యూషకుమారి పేర్కొన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్కానింగ్ కేంద్రాలకు నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేసే విధంగా ప్రవర్తిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. లింగ నిర్ధారణతో తీసుకొనే నిర్ణయాల వల్ల జనాభాలో సమతుల్యత లోపిస్తుందని ఐసీడీఎస్ పీడీ కె.విజయ కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఐవో డాక్టర్ ఎన్.రాజకుమారి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కర్రీ పాయింట్‌లో విజిలెన్స్ సోదాలు


స్వాధీనం చేసుకున్న సిలిండర్లతో విజిలెన్స్ అధికారులు

రాజమహేంద్రవరం, జనవరి 24(ఆంధ్రజ్యోతి): తిలక్‌రోడ్‌లోని వనిత కర్రీపాయింట్ అండ్ క్యాటరింగ్‌లో విజిలెన్స్ అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. ఐదు వాణిజ్య అవసరాలకు వాడుతున్న గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకొని యజమాని పిల్లి శ్రీనివాసరావుపై కేసు నమోదు చేశారు. తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుళ్లు లోవకుమార్, వీరబాబు పాల్గొన్నారు.

దుర్గేష్‌ను పరామర్శించిన డాక్టర్ రవిరామ్ కిరణ్

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 24: జనసేన నేత కందుల దుర్గేష్‌ను డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ బుధవారం పరామర్శించారు. దుర్గేష్ సతీమణి ఉషారాణి ఇటీవల మరణించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

28న భారీ హిందూ సంగమం


రాజమహేంద్రవరం కల్చరల్, జనవరి 24: అయోధ్యలో శ్రీబాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ చేసిన సందర్భంగా ఆదివారం రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్‌లో భారీ హిందూ సంగమం నిర్వహిస్తున్నామని శ్రీరామ ఉత్సవ సమితి ప్రతినిధులు చెప్పారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో సమితి గౌరవాధ్యక్షుడు డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడారు. జాతీయ పక్షి అంటే నెమలి అని ఎలా చెబుతామో జాతీయ పురుషుడు అంటే శ్రీరాముడు అని చెబుతామని గుర్తుచేశారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు భారీ హిందూ సంగమం నిర్వహిస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఓలేటి సత్యనారాయణ, సమితి అధ్యక్షుడు దినేష్ వైష్ణవ్, ఉపాధ్యక్షుడు గుండెపూడి సురేష్, కోశాధికారి బండ్ల రామశంకర్, కర్రి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ పరివర్తన ఆడపిల్లలకే సాధ్యం

రాజానగరం, జనవరి 24 : సమాజాన్ని సక్రమ మార్గంలో నడిపించగల శక్తి ఆడపిల్లలకు మాత్రమే ఉంటుందని గైట్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో షేక్ మీరా అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా గైట్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజానగరం హైస్కూల్లోని బాలికలకు సమాజంలో బాలికల సంరక్షణ, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
జిల్లా వార్తలు

గురువారం 25 జనవరి 2024 | 5

29న రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా 8

నేపాళ కాయలు తిన్న 8 మంది చిన్నారులకు అస్వస్థత 7

అనపర్తిలో ఇద్దరు అనుమానాస్పద మృతి 8

ఓదార్చి.. అభయమిచ్చి..

- చంద్రబాబు అక్రమ అరెస్టుతో మనోవేదనకు గురై మరణించిన టీడీపీ అభిమానుల కుటుంబాలకు భువనేశ్వరి ఓదార్పు
- అధైర్యపడొద్దని అండగా ఉంటామంటూ భరోసా
- పార్టీ కార్యకర్తలు తమ కుటుంబ సభ్యులని గుర్తుచేసిన భువనేశ్వరి
- వారికి ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ
- జగ్గంపేట, పెద్దాపురం, తుని, కాకినాడలలో నాలుగు కుటుంబాలకు పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత
- నిజం గెలవాలి కార్యక్రమానికి వచ్చిన భువనేశ్వరికి మహిళల సంఘీభావం

తమ కుటుంబం కష్టంలో ఉన్నప్పుడు ఆవేదనతో చలించిన ప్రతి కుటుంబానికి రుణపడి ఉన్నామని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిజం గెలవాలి మూడు రోజుల పర్యటనలో భాగంగా భువనేశ్వరి బుధవారం కాకినాడ జిల్లాలో పర్యటించారు. స్కిల్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనోవేదనకు గురై మృతి చెందిన నలుగురు టీడీపీ కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి ఓదార్చారు. ఇంటిపెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్తలు తమ కుటుంబం సభ్యులు వంటివారని, అలాంటి కుటుంబాలు ఆవేదనలో ఉంటే ఓదార్చడం తమ బాధ్యత అని వివరించారు. ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని కోరారు. తొలిరోజు కాకినాడ జిల్లా పర్యటన ముగించుకున్న భువనేశ్వరి బుధవారం రాత్రి బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చేరుకున్నారు.



కాకినాడలో సత్యవతి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న నారా భువనేశ్వరి



ఎర్రకోనేరులో బాధిత కుటుంబానికి రూ.3 లక్షల చెక్కు ఇస్తున్న దృశ్యం

కాకినాడలో సత్యవతి కుటుంబాన్ని ఓదార్చిన భువనేశ్వరి

కాకినాడ సిటీ, జనవరి 24: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించిన సమయంలో వేదనకు గురై మరణించిన నగర తెలుగు మహిళాధ్యక్షురాలు చిక్కాల సత్యవతి కుటుంబాన్ని నిజం గెలవాలి.. కార్యక్రమంలో భాగంగా బుధవారం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించారు. కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో సత్యవతి నివాసానికి విచ్చేసి కుటుంబసభ్యులను ఓదార్చారు. భువనేశ్వరిని చూసి ఆమె కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. సత్యవతి కుటుంబానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రూ.3 లక్షల చెక్కు ఆర్థిక సాయంగా భువనేశ్వరి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, మాజీ మేయర్ సుంకర పావని, నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నేతలు పేరాబత్తుల రాజశేఖర్, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఏసుదాసు, ఎంఏ తాజుద్దీన్, తుమ్మల రమేష్, వొమ్మి బాలాజీ, గుత్తుల రమణ, వాసిరెడ్డి చిట్టిబాబు, ఎండీ అన్సర్, తుమ్మల సునీత, మల్లిపూడి నాగదీపిక, గుజ్జు దుర్గ పాల్గొన్నారు.

తునిలో నూకరాజు కుటుంబానికి పరామర్శ

తుని రూరల్, జనవరి24: టీడీపీ అధినేత, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపంతో మృతి చెందిన ఎర్రకోనేరు గ్రామానికి చెందిన ఇసరపు నూకరాజు కుటుంబాన్ని నారా భువనేశ్వరి పరామర్శించారు. ఆమె తేటగుంట శివారు ఎర్రకోనేరుకు చేరుకుని మృతి చెందిన నూకరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడవద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.3 లక్షలు ఆర్థిక సహాయంగా చెక్కును అందజేశారు. ఆమె వెంట టీడీపీ తుని నియోజకవర్గ ఇన్‌చార్జి యనమల దివ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు, జ్యోతుల నవీన్, ఎస్వీఎస్ వర్మ, యనమల శివరామకృష్ణన్, పోల్నాటి శేషగిరిరావు, మోతుకూరి వెంకటేష్, బిక్కిన శ్రీనివాసరావు, చింతమనీడి నాగ సోమరాజు అబ్బాయి, గొల్లపల్లి రాంబాబు తదితరులు ఉన్నారు.



వీరబాబు చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న భువనేశ్వరి

జగ్గంపేటలో వీరబాబు కుటుంబానికి పరామర్శ

జగ్గంపేట,జనవరి24: జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామానికి చెందిన పడాల వీరబాబు కుటుంబాన్ని బుధవారం నారా భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గతేడాది సెప్టెంబరు 19న గుండెపోటుతో మృతి చెందిన వీరబాబు కుటుంబ సభ్యులను కలిసి వారికి రూ.3 లక్షల చెక్కును అందజేశారు. నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి బుధవారం మధురపూడి ఎయిర్‌పోర్టు నుంచి జగ్గంపేట మండలం గుర్రప్పాలెం ఉదయం 11 గంటలకు చేరుకున్నారు. నేరుగా వీరబాబు ఇంటికి చేరుకుని అతని భార్యని, కుటుంబ సభ్యులను పరామర్శించడంతోపాటు టీడీపీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్‌బాలయోగి, ఎమ్మెల్యే చినరాజప్ప, నేతలు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఉండవల్లి వీర్రాజు, పాలంశెట్టి మురళీకృష్ణ, కొత్త కొండబాబు, పాలంశెట్టి రవి, జ్యోతుల లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



సుబ్బారావు భార్య చెల్లాయమ్మకు రూ.3 లక్షల చెక్కు అందిస్తున్న దృశ్యం

పెద్దాపురంలో రూ. 3 లక్షల చెక్కు అందజేత

పెద్దాపురం, జనవరి 24 : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి యాత్ర బుధవారం పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో సాగింది. చంద్రబాబును స్కిల్ డవలప్‌మెంట్ కేసులో జైలులో నిర్బంధించిన సమయంలో వేదనకు గురై మృతి చెందిన బుద్దాల సుబ్బారావు కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. మృతుడు భార్య చెల్లాయమ్మ, కుమారులు రాజబాబు, సూరిబాబులను భువనేశ్వరి పరామర్శించి వారికి రూ.3 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు తనయుడు మాట్లాడుతూ తన తండ్రి టీడీపీని ఎంతో అభిమానించేవారని, ఓసారి పార్టీ పనిపై హైదరాబాద్ వెళ్తే తన తండ్రి వద్ద డబ్బులు అయిపోయాయని, విషయాన్ని చంద్రబాబుకు చేరవేస్తే ఆయన సీఎంగా ఉన్న సమయంలో తన తండ్రికి ఏసీ బస్సు టిక్కెట్ తీయించి ఇంటికి పంపించారని గుర్తుచేస్తూ అప్పటికి టిక్కెట్‌ను చూపిస్తూ విలపించారు. దీంతో భువనేశ్వరి సైతం ఇదంతా విని చలించిపోయారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబు రాజు, గుడా మాజీ డైరెక్టర్ ఎలిశెట్టి నాని తదితరులు పాల్గొన్నారు.



కాకినాడలో పర్యటిస్తున్న చంద్రబాబు సతీమణి భువనేశ్వరితో కరచాలనం చేస్తున్న మహిళలు

అమలాపురంలో ఘన స్వాగతం.. నేటి టూర్ షెడ్యూల్ ఇలా..

కాకినాడ జిల్లా పర్యటన తర్వాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చేరుకున్న నారా భువనేశ్వరికి టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమలాపురం సత్యనారాయణ గార్డెన్స్‌లో బసచేసిన భువనేశ్వరి గురువారం ఉదయం 10 గంటలకు బయలుదేరి పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని అయినవిల్లి మండలం ఎస్.మూలపొలం వెళ్లి బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ చేస్తారు. తర్వాత ఉప్పలగుప్తం మండలం చల్లపల్లికి మధ్యాహ్నం 12.25 గంటలకు వెళతారు. అక్కడి నుంచి అల్లవరం మండలం రెల్లుగడ్డ వెళతారు. 1.40 గంటలకు పేరూరులో లంచ్‌కు ఆగుతారు. అనంతరం రాజోలు అసెంబ్లీ నియోజకవర్గంలోని విశ్వేశ్వరాయపురానికి, అక్కడి నుంచి కపిలేశ్వరపురం మండలం నల్లూరుకు సాయంత్రం 5.30 గంటలకు, మండపేట పరిధిలోని పాలతోడుకు 6.40 గంటలకు, బిక్కవోలు మండలం బలభద్రపురానికి రాత్రి 7.10 గంటలకు చేరుకుని ఆ కుటుంబాలకు చెక్కులు అందిస్తారు.



రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో బాధితులు

గోపాలపురంలో డెంగీ?

ఇందిరమ్మ కాలనీలో విషజ్వరాల విజృంభణ

గోపాలపురం, జనవరి 24: గోపాలపురం ఇందిరమ్మ కాలనీలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో అక్కడ నివసిస్తున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మురికినీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం, చెత్తాచెదారం పేరుకుపోవడమే దీనికి ప్రధాన కారణమని కాలనీవాసులు చెబుతున్నారు. ఇందిరమ్మ కాలనీకి చెందిన ఒకే కుటుంబంలోని ఇద్దరు అన్నదమ్ములు విషజ్వరాల భారిన పడడంతో మొదటి గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందారు.ఇరువురికి డెంగీ లక్షణాలు కనిపించడంతో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అదే కాలనీకి చెందిన ఒక వివాహిత డెంగీ భారిన పడినట్టు సమాచారం. అన్నదమ్ములిద్దరికి తెల్లరక్తకణాల సంఖ్య తగ్గిపోవడంతో రక్తదాతల కోసం ఎదురు చూస్తున్నట్టు తెలిసింది.

నేడు మినీ జాబ్‌మేళా

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 24 : రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గంలోని జిల్లా ఉపాధికల్పనా కార్యాలయం ప్రాంగణంలో ఈ నెల 25వ తేదీన మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నామని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి హరీష్‌చంద్రప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం.కొండలరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఎల్ఐసీ, టాటా ఎలక్ట్రానిక్స్, అపోలో ఫార్మసీ తదితర కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఉద్యోగాలకు 19 నుంచి 40 ఏళ్ల మధ్య ఉన్నవారు అర్హులన్నారు. ఆసక్తిగలవారు గురువారం ఉదయం పది గంటలకు హాజరుకావచ్చన్నారు. మరిన్ని వివరాలకు 91339 12947 నెంబరులో సంప్రదించాలని కోరారు.

కుక్కను తప్పించబోయి.. ప్రమాదానికి గురై

కౌలు రైతు మృతి



కొవ్వూరు, జనవరి 24 : కుక్కను తప్పించబోయి..రోడ్డు పక్కన వేసిన రాళ్ల గుట్ట పైకి ఎక్కి ప్రమాదానికి గురై ఒక వ్యక్తి మృతిచెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నిడదవోలు మండలం పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన జగతి రాంబాబు (42) అదే గ్రామంలో పూలతోట కౌలుకి తీసుకుని సాగు చేసుకుంటూ జీవిస్తున్నాడు.బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు పూలతోటకు వెళ్లి పువ్వులు కోసుకుని మోటారుసైకిల్‌పై బొబ్బర్లంక మార్కెట్‌లో ఇచ్చి వెనక్కి తిరిగి వస్తుండగా కొవ్వూరు మండలం సీతంపేట గ్రామంలో కుక్కను తప్పించబోయి రోడ్డు ప్రక్కన రాళ్లగుట్ట పైకి ఎక్కి ప్రమాదానికి గురయ్యాడు. తలకు బలమైన రక్త గాయాలు కావడంతో 108లో నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరీక్షించి మృతిచెందినట్టు ధ్రువీకరించారు.సమాచారం తెలుసుకున్న కొవ్వూరు రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి భార్య సత్యశ్రీ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు రూరల్ ఎస్ఐ సతీష్ తెలిపారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు చిత్రంలో మాజీ మంత్రులు జవహర్, కొల్లు రవీంద్ర, ఉమా తదితరులు

మార్చిలోనే ఎన్నికలు

ఓటర్ వెరిఫికేషన్ శిక్షణలో మాజీ మంత్రులు

కోరుకొండ, జనవరి 24 : సార్వత్రిక ఎన్నికల సమయం ఆసన్నమైందని..ఫిబ్రవరిలో నోటిఫికేషన్, మార్చిలో ఎన్నికలు జరగవచ్చని మాజీ మంత్రులు, జోనల్ ఇన్‌చార్జ్‌లు ప్రత్తిపాటి పుల్లారావు, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, కేఎస్ జవహర్ పిలుపునిచ్చారు.కోరుకొండ శివారు బూరుగుపూడి గేటు వద్ద టీడీపీ కార్యాలయంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు సం బంధించి 5 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 35 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మదర్ లోర్ ఆఫ్ ఓటర్ వెరిఫికేషన్ శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. మాజీ మంత్రులు శిక్షణలో పాల్గొన్న 150 మంది ప్రతినిధులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.బూత్, యూనిట్, క్లస్టర్ స్థాయిల్లో ఏ విధంగా సమావేశాలు నిర్వహించాలి , బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ప్రజలందరికీ అర్థమవ్వాలి, ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశాలపై పలు సూచనలు చేశారు. దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ ఇన్‌చార్జ్ స్థాయి వరకు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. భవిష్యత్‌లో ప్రతి ఒక్కరి సేవలను గుర్తించి అందుకు తగ్గ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. 35 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇప్పుడు శిక్షణ పొందుతున్న 150 మంది ప్రతినిధులు ఆయా గ్రామాల్లో బూత్, యూనిట్, క్లస్టర్‌లో సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు ఓటర్ వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు.సమావేశానికి ముందు పరిటాల రవి వర్ధంతి సందర్భంగా సమావేశంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అడపా వీరబాబు, కంటే నాగ కేశవరావు, మాదబోయిన అప్పారావు, బుడ్డిగ వీర వెంకట సత్యనారాయణ,ఎంపీటీసీ పీతా శ్రీనుబాబు, కందుల రాయుడు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం రాజమహేంద్రవరం ఆర్టీసీ బస్టాండ్లలో డ్రైవర్స్ డే నిర్వహించారు. ఆర్టీసీ జిల్లా అధికారిణి షర్మిలా అశోక ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు గులాబీలు, చాక్లెట్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. - రాజమహేంద్రవరం అర్బన్

జగన్ పాలనలో దళితులకు రక్షణ లేదు

శానిటరీ ఇన్‌స్పెక్టర్ దంపతులను పరామర్శించిన టీడీపీ నాయకులు

- బాధితుడిపైనే కేసా?
- నిందితుడిని కఠినంగా శిక్షించాలి
- బాధితులకు అండగా ఉంటాం
- గంటి హరీష్‌మాధుర్, ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 24: జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండాపోయిందని అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి గంటి హరీష్ మాధుర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రి ఐసీయూలో ఉన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ కప్పల రజనీదేవిని చూశారు.ఆమె అపస్మారక స్థితిలో ఉండడంతో ఆరోగ్యపరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రజనీదేవి భర్త శానిటరీ ఇన్‌స్పెక్టర్ ధనరాజుతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తున్న ధనరాజు,రజనీదేవి దంపతులకు న్యాయం చేయాలన్నారు. నడిరోడ్డుపై రజనీదేవిపై దాడి చేస్తే స్పందించాల్సిన కమిషనర్ ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. దాడి చేసిన వ్యక్తిపై సెక్షన్ 307 పెట్టాలన్నారు. రజనీకి న్యాయం చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. రజనీదేవి, ధనరాజులపై దాడి జరిగితే ధనరాజుపైన కేసులు కట్టడం ఎంత వరకు న్యాయమన్నారు. అక్కడ నుంచే కమిషనర్ దినేష్ కుమార్, ప్రకాష్ నగర్ పోలీసులతో ఆదిరెడ్డి శ్రీనివాస్ ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం గంటి హరీష్ మాధుర్ బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.వారి వెంట కప్పల వెలుగుకుమారి, కోరుకొండ చిరంజీవి ,ధారా యేసురత్నం,పాము బాబూరావు, ప్రశాంతి ఉన్నారు. బుధవారం సాయంత్రం ఆసుపత్రికి వచ్చి కప్పల రజనీ దేవిని కమిషనర్ దినేష్ కుమార్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వినూత్న, కార్పొరేషన్ అధికారులు సిహెచ్ శ్రీనివాసరావు పరిశీలించారు. మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు.



ఐసీయూలో బాధితురాలి పరిస్థితిపై వైద్యులతో మాట్లాడుతున్న ఆదిరెడ్డి వాసు,గంటి హరీష్‌మాధుర్

ఎస్సీ ఎస్టీ కేసుగా మార్పు : డీఎస్పీ



రాజమహేంద్రవరం, జనవరి 24 (ఆంధ్రజ్యోతి): చట్టానికి ఎవరూ అతీతులు కాదని.. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటివారైనా శిక్షార్హు లేనని సెంట్రల్‌జోన్ డీఎస్పీ విజయ్‌పాల్ స్పష్టం చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పెద్దిరెడ్డి వెంకన్న మధ్య జరిగిన వివాదంలో పోలీసులు సరిగా స్పందించలేదని మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవమన్నారు. ప్రభుత్వాస్పత్రి నుంచి సమాచారం వచ్చిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు ప్రారంభించారన్నారు.ఎస్పీ జగదీశ్ ఆదేశాలతో కేసును ఎస్సీఎస్టీ కేసుగా మార్పు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసన

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆందోళన

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 24: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ,ఉపాధ్యాయులకు బాకీ ఉన్న రూ . 18వేల 96 కోట్లు బకాయిలను వెంటనే చెల్లించాలని , 30 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని, ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని ,పాత పెన్షన్ విధానం అమలు చేయాలనే డిమాండ్స్‌తో యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ఉద్యోగులు ఆందోళన చేశారు. కంబాలచెరువు నుంచి గోకవరం బస్టాండ్ అంబేడ్కర్ విగ్రహం వరకు బుధవారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధ్యక్షుడు పి జయకర్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పట్ల ప్రభుత్వం అత్యంత నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ వైఖరిని విడనాడకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ పాత పెన్సన్ విధానాన్ని పునరుద్ధరించేంత వరకు యూటీఎఫ్ పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సహాధ్యక్షురాలు ఎం.విజయగౌరి, కోశాధికారి ఈవీఎస్ఆర్ ప్రసాద్, కార్యదర్శులు ఎన్.రవిబాబు,రమేష్ బాబు, దయానిధి, రాజేశ్వరి, అనిత, రూపస్ రావు, ఎం.శ్రీనివాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రేపు నిడదవోలుకు నారా భువనేశ్వరి రాక



భువనేశ్వరి పర్యటించే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే శేషారావు

నిడదవోలు, జనవరి 24: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 26న శుక్రవారం నిడదవోలు మండలంలో పర్యటించనున్నారని నిడదవోలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. బుధవారం నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం, పందలపర్రు, కలవచర్ల గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించే ప్రాంతాల్లో రూట్ మ్యాప్‌ను ఆయన పర్యటించి ఖరారు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బూరు గుపల్లి శేషారావు మాట్లాడుతూ నిజం గెలవాలి యాత్ర ద్వారా నారా చంద్రబాబునాయుడు జైలులో ఉన్న సమ యంలో చనిపోయిన కార్యకర్తలు నాయకుల కుటుంబా లను పరామర్శించి వారిని ఆదుకునే కార్యక్రమమే నిజం గెలవాలి యాత్ర అన్నారు. 26న మధ్యాహ్నం కలవచర్ల, పందలప్రరు, తిమ్మరాజుపాలెం గ్రామాల్లో ఆమె పర్యటించనున్నారని అన్నారు. ఆయన వెంట కొమ్మిన వెంకటేశ్వరరావు, తిరుపతి సత్యనారాయణ, జుజ్జవరపు గోపాలకృష్ణ, తుమ్మూరి పెద శేషగిరి తదితరులు పా ల్గొన్నారు.

ఉత్తరాంధ్ర జిల్లా నేతలకు మద్దిపాటి శిక్షణ



విశాఖలో టీడీపీ నేతలకు శిక్షణ ఇస్తున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాజు

నల్లజర్ల, జనవరి 24 : రాబోయే ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర జిల్లాల నేతలకు విశాఖలో బుధవారం నుంచి శిక్ష ణ ఇస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకట్రావు పేర్కొన్నారు.

గోపాలపురం: ఉత్తరాంధ్ర జిల్లాలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతోపాటు ముఖ్య నేతలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం బుధవారం విశాఖపట్నం టీడీపీ పార్టీ కార్యాలయంలో వివిధ అంశాలపై నిర్వహించినట్లు మద్దిపాటి వెంకట్రాజు ఒకప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజానగరం టీడీపీ ఇన్‌చార్జ్ బొడ్డు అనంతవెంకటరమణచౌదరి, ఆయా నియోజవర్గాలకు చెందిన ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నట్లు తెలిపారు.

హడావిడిగా ప్రారంభోత్సవాలు



తాళ్ళపూడి, జనవరి 24 : వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 5 సంవత్స రాలు పూర్తి అవుతున్నా ఎంతో గొప్పగా ప్రకటించుకున్న సచివాలయం, ఆర్‌బీకే, హెల్త్ సెంటర్ల నూతన భవనాలు ఇంకా ప్రజలకు అందుబాటులోకి రాని పరిస్థితి నెలకొంది. మండలంలో దాదా పుగా 17 భవనాలు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ముఖ్యంగా నియోజకవర్గం ఇన్‌చార్జిల మార్పుల నేపథ్యంలో నూతన ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాలు చడీచప్పుడు కాకుండా హడావిడిగా కానిచ్చేశారు. కొత్త ఇన్‌చార్జిగా తలారి వెంకట్రావు బాధ్యతలు తీసుకోనున్నారు. ఈలోపే ప్రారంభోత్సవాలు పూర్తిచేయాలని నాయ కులకు, అధికారులకు ఆదేశాలు అందాయి. కార్యక్రమాలకు మంత్రి తానేటి వనిత హాజరవుతారని సమాచారం అందజేశారు. కానీ మంత్రి రాలేదు. ప్రా రంభోత్సవాలు కానిచ్చేశారు. చిన్నచిన్న కార్యక్రమాలకు సైతం ఎంతో అట్టహాసంగా ప్రారంభోత్సవాలు చేసే నాయకులకు హడావిడిగా ప్రారంభించేయాలని ఆదేశాలు రావడంతో నాయకులు కూడా పైసా ఖర్చు లేకుండా జరిగిపోతుండడంతో సంతోషంగా ప్రారం భిస్తున్నారు. మండలంలో పూర్తి కావాల్సిన భవనాలు ఇంకా ఉన్నాయి.

తలారికి సహకరించండి



సమావేశంలో మాట్లాడుతున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు, జనవరి 24 : ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు కొవ్వూరు వచ్చారని అందరూ సహకరించాలని గోపాలపురం ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు అన్నారు. కొవ్వూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం వైసీపీ కొవ్వూరు మండలం నాయకులు, మధ్యాహ్నం టౌన్ నాయకులతో విడివిడిగా సమావేశమయ్యారు. గ్రామాల వారీగా నాయకులతో విడివిడిగా సమావేశమై పరిచయం చేసుకున్నారు. రాజీవ్‌కృష్ణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కొవ్వూ రు నుంచి తలారి వెంకట్రావును గెలిపించి జగనన్నకు బహుమతిగా అందజేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎస్. రాజీవ్‌కృష్ణ, ఎంపీపీ కాకర్ల నారాయుడు, జడ్పీటీసీ బొంతా వెంకటలక్ష్మి మున్సిపల్ ఛైర్‌పర్సన్ భావన రత్నకుమారి, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, రుత్తల భాస్కరరావు, పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం



నిడదవోలులో బాలికలకు పుస్తకాలు, పలకలు పంపిణీ చేసిన రోటరీ ప్రతినిధులు

నిడదవోలు, జనవరి 24: బాలికల విద్యాభి వృద్ధికి రోటరీ ప్రోత్సాహాన్ని అందించడం అభినంద నీయమని మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని ఉర్దు పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు మాట్లాడుతూ బాలికలను సంరక్షించుకోకపోతే మానవ జాతి మనుగడకే ముప్పని బాలికలను విద్యావంతులను చేయ డం ప్రధాన ఉద్దేశ్యంగానే జాతీయ బాలికా దినోత్స వం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఉర్దు పాఠశాలలో బాలికలకు బోధన అభ్యాసన సామాగ్రి, పలకలు, బలపాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, శివకుమార్, గోపిరెడ్డి శ్రీనివాస్, గాజుల రంగారావు, గొన్నాబత్తుల రామారావు పాల్గొన్నారు.

ఎట్టకేలకు తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

తాళ్లపూడి, జనవరి 24 : అంగన్‌వాడీల ఉద్యమా నికి తెరదించుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల కోర్కెలు ఆమోదించిన సందర్భంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలను తెరవడానికి వెళ్లిన వారికి ఇక్కట్లు తప్పలేదు. కేంద్రాల తాళాలు ఎక్కడ ఉన్నా యో తెలియక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కొన్ని చోట్ల ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వచ్చి తాళాలు తెరిపించారు. తీరా కేంద్రాలు తెరిచాక చూస్తే పిల్లలకు ఇచ్చే పాల ప్యాకెట్లు, ఇతర పోషకాహారా లు పురుగులు పట్టి పాడైపోయాయి. దాదాపు 40 రోజుల తరువాత తెరిచిన కేంద్రాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని టీచర్లు, ఆయాలు వాపోయారు.



పురుగులు పట్టిన పాలు, రాగి పిండి ప్యాకెట్లు

ఆర్టీసీ బస్టాండ్‌లో యూపీఐ సేవలు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 24 : ఆర్టీసీ బస్టాండ్లలోని ఓపీఆర్ఎస్ కౌంటర్లలో బుధవారం నుంచి యూపీఐ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని ఆర్టీసీ రాజమహేంద్రవరం డిపో మేనేజర్ షేక్ షబ్నం తెలిపారు. ప్రయాణీకులు టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకునే సమయంలో పేటీఎం, భీమ్, గూగుల్‌పే, ఫోన్ పే వంటివి వినియోగించి నగదు రహిత లావాదేవీలు చేయవచ్చని, అలాగే ఓపీఆర్ఎస్ కౌంటర్ల వద్ద క్యూఆర్ కోడ్ పేమెంట్స్ కూడా అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ప్రయాణీకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికుల ఇబ్బందులు గమనించి ప్రవేశపెట్టామన్నారు.

ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలి

● కొవ్వూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణశ్రీనివాస్‌నాయక్

కొవ్వూరు, జనవరి 24 : ప్రతిఒక్కరూ రహదారి భద్రతా నియమ నిబంధనలు పాటించి ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని కొవ్వూరు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.స్వర్ణ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వై.వి.వి.ఎస్.కుమార్ ఆధ్వర్యంలో బుధవారం డ్రైవర్స్ డేను నిర్వహించారు. ఎంవీఐ నాయక్ డ్రైవర్లకు థ్యాంకు ఫర్ సేఫ్టీ డ్రైవింగ్ అంటూ డ్రైవర్లకు పుష్పగుచ్ఛాలు, వాటర్‌బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా డెల్టా ఆసుపత్రి సిబ్బందితో ఆర్టీసీ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కొవ్వూరు ఆర్టీసీ డిపోలో బుధవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో 35వ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంవీఐ బి.స్వర్ణ శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ డ్రైవర్ ప్రాముఖ్యతను వివరించారు.



కొవ్వూరు ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు గులాబి పువ్వులు ఇచ్చి డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంవీఐ స్వర్ణ శ్రీనివాసనాయక్, కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

రహదారి ప్రమాదాలను నివారించడానికి ప్రతిఒక్కరూ భద్రతా నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఎంవీఐ ఎండీ జమీర్, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● డీఎంహెచ్‌వో డాక్టర్ సంధ్య



ఆరోగ్య సురక్షలో సిబ్బందికి సూచనలు ఇస్తున్న డాక్టర్ సంధ్య

కొవ్వూరు, జనవరి 24 : ఆరోగ్య సురక్షా శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జె. సంధ్య అన్నారు. కొవ్వూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సంధ్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి, వైద్య సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. ఈ శిబిరంలో గైనకాలజిస్టు డాక్టర్ భారతి, జనరల్ మెడిసిన్ డాక్టర్ చిరంజీవి, వైద్య సిబ్బంది 367 మంది రోగులను పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ పథకం కింద 33 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కంటమణి రమేష్‌బాబు, మాజీ కౌన్సిలర్ బావన రాజేష్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్, యుహెచ్‌సీ వైద్యులు టి.సుష్మ, అప్తామెట్రిషియన్ టి.ఆనంద్, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి ఘన స్వాగతం



నారా భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న ఆదిరెడ్డి శ్రీనివాస్, గంటి హరీష్ ,జ్యోతుల నవీన్

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 24: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వచ్చిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి మధురపూడి ఎయిర్‌పోర్టులో ఆ పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. "నిజం గెలవాలి" కార్యక్రమం కోసం బుధవారం ఆమె వచ్చారు. ఆమెకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, టీడీపీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు కేఎస్ జవహర్, గంటి హరిష్ మాధుర్, జ్యోతుల నవీన్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

29న 'తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా'

● రాజమహేంద్రవరంలో సభ - చంద్రబాబు హాజరు

రాజమహేంద్రవరం, జనవరి24(ఆంధ్రజ్యోతి) : టీడీపీ జాతీ య అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 29వ తేదీన రాజమహేంద్రవరం రానున్నారు. ఆరోజు 'తెలుగుదేశం పిలుస్తోందిరా కద లిరా" అనే పేరుతో రాజమహేంద్రవరం రూరల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. వాస్తవానికి ఈ సభను ఈనెల 27న నల్లజర్ల మండలం దూబచర్లలో నిర్వహించాల్సి ఉంది. కానీ జిల్లావ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొనడానికి దూరం అవుతుందనే కారణంతో రాజమహేంద్రవరానికి మార్చుచేశారు. ఫోర్త్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డుకు దగ్గరలో కొంతమూరు, కోలమూరు ప్రాంతాల్లో సభా స్థలం కోసం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి బుధవారం పరిశీలించారు. 26న నారా భువనేశ్వరి బిక్కవోలులోనూ, నిడదవోలులోనూ "నిజం గెలవాలి" అనే కార్యక్రమంలో పాల్గొంటారు.

నేడు ఆమ్ ఆద్మీ ఆధ్వర్యంలో బహిరంగ సభ

కొవ్వూరు, జనవరి 24 : కొవ్వూరు పట్టణంలో గురువారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నాయకులు మన్నవ రఘురాం తెలిపారు. గురువారం ఉదయం కొవ్వూరు మెరకవీధి నుంచి నియోజకవర్గ ఇన్‌చార్జి యంగల వరప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు. బస్టాండ్ సెంటర్‌లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్.మణినాయుడు, రాష్ట్ర కన్వీనర్ శీరా రమేష్‌కు మార్, రాష్ట్ర మహిళా కన్వీనర్ శీతల్ మదాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వరదరాజ సాంచి, రాష్ట్ర అధికార ప్రతినిధి కాట్లూరి కృష్ణమోహన్, జిల్లా కన్వీనర్ యార్లగడ్డ శ్రీనివాస్, సీవైఎస్ఎస్ రాజమహేంద్రవరం ఇన్‌చార్జి కె.సంతోష్‌లు పాల్గొంటారన్నారు. 26న ఉదయం 10 గంటలకు కోనసీమ జిల్లా రావులపాలెం సెంటర్‌లో నల్లి శ్రీనివాస్, మేర్ల శాస్త్రుల ఆధ్వర్యంలో బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభలలో అరవింద్ కేజ్రీవాల్ అభి మానులు, కార్మికులు, కర్షకులు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు.

తాడిపర్రులో గంగాలమ్మ జాతర

ఉండ్రాజవరం, జనవరి 24: మండలంలోని తాడిపర్రు రజక సేవా సంఘం ఆధ్వర్యంలో గంగాలమ్మ జాతర ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పూజలు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం రజక చెరువులో నిమజ్జనం చేశారు. సంఘ నాయకులు కాకరపర్తి సూర్యచంద్రరావు, గోటేటి మల్లన్న, సాలూరి పోసియ్య, పాలెపు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

నల్లజర్ల, జనవరి 24: నల్లజర్ల హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేస్తున్న 114మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసినట్లు ఎంఈవో సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం నల్లజర్ల సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్ చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేణ్ని వెంకట లక్ష్మి,సీహెచ్ మనోహర్‌కుమార్ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే విజయాలు

● స్వర్ణభారత్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ దీపావెంకట్
● పలువురు ప్రముఖులకు వివేకానంద పురస్కారాలు ప్రదానం



పురస్కారాలు అందుకున్న ప్రముఖులు

అనపర్తి, జనవరి 24 : ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగితే సాధించలేనిది ఏదీ లేదని, స్వామి వివేకానందుడు చెప్పిన మార్గాలను అనుసరించడం ద్వారా విజయం మన చెంతనే ఉంటుందని స్వర్ణ భారత్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె దీపావెంకట్ అన్నారు. అనపర్తిలోని శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద యువజనోత్సవంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. యువజనోత్సవం సందర్భంగా అనపర్తిలోని వివేకానంద సెంటర్‌లో స్వామి వివేకానందుడి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ గాలిలోకి బెలూన్లను ఎగురవేసి యువజనోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దుప్పలపూడిలోని ఆర్వీఆర్ కన్వెన్షన్ హాలులో సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన యువ జనోత్సవంలో 2024 ఏడాదికి గాను ఆధ్యాత్మిక రంగంలో సేవలందిస్తున్న ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, వైద్య రంగంలో సేవలందిస్తున్న డాక్టర్ గోలి వెంకటరామారావు, న్యాయ రంగంలో సేవలందిస్తున్న హైకోర్టు న్యాయవాది నల్లమిల్లి శివారెడ్డిలకు స్వామి వివేకానంద జీవన సాఫల్య పురస్కారాలను, స్వర్ణ భారత్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ యిమ్మణ్ణి దీపా వెంకట్‌కు స్వామి వివేకానంద ఎక్స్‌లెన్స్ అవార్డులతో పాటు స్వామి ప్రతిమ, మెమెంటోలను ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా చాగంటి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి జీవితంలో ముందడుగు వేసేలా చైతన్య పరచడమే స్వామి వివేకానందుని లక్ష్యమని అన్నారు. దీపా వెంకట్ ప్రసంగిస్తూ సేవ చేయడం ద్వారా ఆత్మ సంతృప్తి లభిస్తుందని తన తండ్రి వెంకయ్య నాయుడి స్ఫూర్తితో ట్రస్టును ప్రారంభించి గ్రామీణ ప్రాంతాలలో యువతకు పలు అంశాలపై శిక్షణను అందిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా సమితి సేవలు అందించడమే కాకుండా వివేకానందుని భావజాలాన్ని యువతలోకి తీసుకువెళ్లేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. స్వామీజీ మాట్లాడుతూ దేశ నిర్మాణానికి మూల స్తంభాలు వంటి యువతలో ఉత్సాహం నింపడమే స్వామీజీ లక్ష్యంగా జీవించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, సత్తి లక్ష్మణరెడ్డి, మేడపాటి రామలింగారెడ్డి, చింతా గోపీకృష్ణారెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యుడు దుర్గాప్రసాద్, సమితి ప్రతినిధులు సత్తి బులితమ్ము, తేతల సుందరరామారెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఇద్దరి మృతి

అనపర్తి, జనవరి 24 : అనపర్తి మండలం రామవరం శివారు రామదాసు పుంత రోడ్డులో రాయవరం వెళ్లే దారిలో రోడ్డు పక్కనే గుడిసె వేసుకుని జీవిస్తున్న జంట అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉండటం సంచలనంగా మారింది. అయితే వారు సంచార జీవనం సాగిస్తున్నారని, నాలుగేళ్లుగా సహజీవనం చేస్తున్నట్లు తెలిసింది. ఎస్ఐ రామారావు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామదాసు పుంత రోడ్డులో గుడిసె వేసుకుని సహజీవనం చేస్తున్న సూరిబాబు (35), మేడపాటి లక్ష్మి (45) బుధవారం ఉదయం మృతి చెంది ఉండటాన్ని గమనించి రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వారు సుమారు నాలుగేళ్లుగా సహజీవనం చేస్తున్నారని, ఎలుకలు పట్టుకుని జీవిస్తుంటారని నిత్యం మద్యం మత్తులో ఉంటారని స్థానికులు చెప్పారన్నారు. లక్ష్మి బంధువులు పెదపూడి మండలం గండ్రేడులో ఉన్నారని తెలియడంతో వారికి సమాచారం అందించామన్నారు. శవ పంచనామాలు నిర్వహించి అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశామని మృతదేహాలను అనపర్తి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని ఎస్ఐ రామారావు తెలిపారు.

యువతలో క్రీడాస్ఫూర్తిని నింపాలి



ఆడుదాం ఆంధ్ర విజేతలతో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఛైర్‌పర్సన్ బావన రత్నకుమారి

కొవ్వూరు, జనవరి 24 : యువతలో క్రీడాస్ఫూర్తిని నింపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను నిర్వహిస్తుందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. బుధవారం కొవ్వూరు పట్టణంలోని నందమూరు రోడ్ ప్రైవేటు లేఅవుట్‌లలో జరుగుతున్న నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను తలారి వెంకట్రావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ భావన రత్నకుమారిలు ప్రారంభించారు. తలారి వెంకట్రావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. సబ్‌కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, ప్రభుత్వ సలహాదారులు ఎస్.రాజీవ్‌కృష్ణ, డీడీవో శాంతమణి, ఎంపీడీవో కె.సుశీల, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్, తహసీల్దార్ బి.నాగరాజునాయక్, సొసైటీ అధ్యక్షుడు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, బావన రాజేష్, రమేష్‌బాబు, భాస్కరరావు, కౌన్సిలర్లు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌పై త్వరలో శిక్షణ

దివాన్‌చెరువు, జనవరి 24: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై శిక్షణ అందిస్తామని ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. సామాజిక ఇంజనీరింగ్ యాక్సెస్, చేరిక యువత సాధికారికత ఉపాధి అనే అంశంపై నన్నయ విశ్వవిద్యాలయంలో బుధవారం వర్క్‌షాప్ నిర్వహించారు. దీనిని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం వీసీ మాట్లాడుతూ మనరాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యఅభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ప్రత్యేక దృష్టిసా రించిందన్నారు. నూతన జాతీయ విద్యావిధానంను పూర్తి స్థాయిలో మన ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కరిక్యూలమ్‌లో 30శాతం నైపుణ్య కార్యక్రమాలు ఉన్నాయన్నారు. రీసోర్స్‌పర్సన్లుగా హాజరైన బెంగుళూరులోని జేవియర్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ప్రొఫెసర్ ఎస్.ఎం.కె.భట్టు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ లోకానందరెడ్డి ఐరాల వివిధ విషయాలను వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, వర్క్‌షాప్ కన్వీనర్ ఆచార్య కె.శ్రీరమేష్, కోకన్వీనర్ పి.ఉమామహేశ్వరీదేవి, అధ్యాపకులు ఎన్.ఉదయభాస్కర్, సుజాత పాల్గొన్నారు.

వైసీపీలో రెండు వర్గాల మధ్య ఘర్షణ

● ఆసుపత్రి ప్రారంభోత్సవంలోనూ అదే తీరు
● కొబ్బరికాయతో తలపగలగొట్టిన అదే పార్టీ నాయకుడు



గాయపడిన జొన్న శ్రీను

చాగల్లు, జనవరి 24 : ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో వైసీపీకి చెందిన రెండు వర్గాల నాయకులు కొట్టుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం కలవలపల్లి శివారు రామచంద్రవరంలో బుధవారం హోం మంత్రి తానేటి వనిత చేతుల మీదుగా ఆరోగ్య ఉపకేంద్రం భవనం ప్రారంభోత్సవానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.స్థానిక వైసీపీ నాయకులు మంత్రి కోసం సాయంత్రం 5.30 గంటల వరకు నిరీక్షించిన రాలేదు. దీంతో మంత్రి పీఏను ఫోన్‌లో సంప్రదించగా మంత్రి రావడం లేదని ప్రారంభోత్సవం మీరే చేసుకోండని చెప్పినట్టు స్థానిక నాయకులు చెబుతున్నారు. దీంతో భవన నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాత కొండేపాటి కాశీ విశ్వనాథం ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించారు. వైసీపీలోని రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. మంత్రి లేకుండా ప్రారంభోత్సవం చేస్తారా అని ఆగ్రహించిన అదే పార్టీకి చెందిన వైసీపీ నాయకుడు వై.జోషి కొబ్బరికాయతో అదే పార్టీకి చెందిన జొన్న శ్రీనును తలపై బలంగా కొట్టాడు. దీంతో తీవ్రగాయమై రక్తస్రావం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యం పొందుతున్నాడు. జోషి కూడ నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్యం పొందుతున్నట్టు తెలిసింది.

ప్రమాదవశాత్తూ చెరువులో పడి వ్యక్తి మృతి

తాళ్లపూడి, జనవరి 24 : మండలంలోని పెద్దేవం గ్రామంలో ఐదురోజుల క్రితం సుగంధి చెరువులో ప్రమాదవశాత్తూ పడిపోయిన వ్యక్తి శవమై తేలాడు. పెద్దేవం గ్రామంలో నీళ్ల తాగే సుగంధి చెరువు తామర తూడు పెరిగి ప్రమాదకరమైన చెరువుగా మారింది. కనీసం నీటిని సైతం వాడుకునేందుకు వీలులేని పరిస్థితి ఏర్పడింది. నాయకులు, అధికా రులు పట్టించుకోకుండా వదిలేశారు. ఈ చెరువులో గ్రామానికి చెందిన చిక్కాల గణేష్ (40) ప్రమాదవశాత్తూ చెరువులో పడి ఊబిలోకి దిగిపోయాడు. కుటుంబ సభ్యులు మాత్రం ఎక్కడికి వెళ్లాడో అని మూడురోజులైనా ఇంటికి రాకపోవడంతో పోలీసుల కు ఫిర్యాదు చేశామని తెలిపారు. బుధవారం మృతదేహం చెరువులో పైకితేలడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా ఎన్నో పశువులు, మనుషులు ఈ చెరువులో పడి చనిపోయిన సంఘటనలు జరిగాయి.

కారు ఢీకొని దంపతులకు గాయాలు

కొవ్వూరు, జనవరి 24: గుర్తు తెలియని కారు ఢీకొని భార్యాభర్తలకు గాయాలైనట్లు కొవ్వూరు పట్టణ హెడ్ కానిస్టేబుల్ చంద్రాల బాబూరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి రామచంద్రరావు, భార్య రామలక్ష్మితో కలిసి ఈనెల 23వ తేదీన కొవ్వూరు ఆర్డీవో కార్యాలయానికి వచ్చి తిరిగి బైక్‌పై ఇంటికి వెళుతున్నారు. కొవ్వూరు గామన్‌బ్రిడ్జి అండర్ పాస్ వద్ద ప్రక్క నుంచి వస్తున్న గుర్తుతెలియని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామచంద్రరావు, రామలక్ష్మిలు ఇద్దరికీ గాయాలుకావడంతో రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. రామచంద్రరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ బాబూరావు తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం : ఇద్దరు మహిళల అరెస్టు

దేవరపల్లి, జనవరి 24: దేవరపల్లి ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై దాడులు చేసి 26 మద్యం సీసాలను స్వాధీనం చేసుకు ని, ఇద్దరు మహిళలను అరెస్టు చేసినట్లు సెబ్‌సీఐ కేవీ స్వామి తెలిపారు. దేవరపల్లి సెబ్‌స్టేషన్ పరిధిలో గోపా లపురం మండలం వాదాలకుంట గ్రామానికి చెందిన కొయ్యా వెంకటలక్ష్మి అక్రమంగా విక్రయిస్తున్న 16మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని దేవరపల్లి గ్రామానికి చెందిన మేడా నాగమణివద్ద 10మద్యం సీసాలను స్వా ధీనం చేసుకుని ఇరువురు మహిళలను అరెస్టు చేసినట్లు తెలిపారు. దేవరపల్లి మండల తహసీల్దార్ రామకృష్ణ వద్ద మండలానికి చెందిన పాత నిందితులు 12మంది పై బైండోవర్ కేసులు నమోదు చేసి హాజరుపరిచినట్లు తెలిపారు.

గోవులను రక్షించిన భజరంగదళ్ సభ్యులు



చాగల్లులో గోవధ నుంచి కాపాడిన గోవులతో భజరంగదళ్ సభ్యులు

చాగల్లు, జనవరి 24 : మండలంలోని ఊనగట్ల పొలాల్లో గోవధ కోసం సిద్ధం చేసిన గోవులను భజరంగదళ్ సభ్యులు, హైందవ సోదరులు కాపాడారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పొలాల్లో గోవధకు తీసుకొచ్చిన ఆవులను సమాచారం తెలుసుకున్న భజరంగదళ్ సభ్యులు హైందవ సోదరులు వాటిని రక్షించి చాగల్లు తీసుకొచ్చారు. స్థానిక తాళ్ళూరి వరప్రసాద్, ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మద్దిపాటి సురేష్, జుట్ట గణపతి, మధుసూదనరావు, డేగల నాగేశ్వరరావు, సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు ఎస్ఐగా అప్పారావు



బాధ్యతలు స్వీకరించిన పులపా అప్పారావు

నిడదవోలు, జనవరి 24: నిడదవోలు పట్టణ పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐగా పులపా అప్పారావు బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన ఎస్ఐ పి.నాగరాజు బదిలీ కావడంతో పులపా అప్పారావు రాజమహేంద్రవరం నుంచి నిడదవోలుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ పులపా అప్పారావు ఆంధ్యజ్యోతితో మా ట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికార్లు ప్రజల సమన్వయంతో పట్టణంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తానని అన్నారు. ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసు కుంటానన్నారు. అలాగే రాత్రి సమయాల్లో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఎస్ఐ అప్పారావు విజయవాడ, అనపర్తి, రాజమహేంద్రవరం 3 టౌన్, 2టౌన్‌లలో పనిచేశారు.

నేడు అఖండ గోదావరికి మహానీరాజనం

కొవ్వూరు, జనవరి 24 : కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో గురువారం రాత్రి అఖండ గోదావరి మాతకు మహానీరాజనం అందజేస్తున్నట్లు గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగొట్ల కృష్ణారావు తెలిపారు. గురువారం పౌర్ణమిని పురస్కరించుకుని గోష్పాదక్షేత్రంలోని ప్రధాన స్నానఘట్టంలో ఉన్న గోదావరిమాతకు 220వ మాసోత్సవ నీరాజనం అందిస్తామన్నారు. భక్తులుపాల్గొనాలన్నారు.

శ్రీలక్ష్మీ నారాయణస్వామికి విశేష పూజలు

నిడదవోలు, జనవరి 24: నిడదవోలు మండలం మునిపల్లి గ్రామంలో ఉన్న శ్రీలక్ష్మీ నారాయణస్వామికి బుధవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఇష్టమైన రోజు కావడంతో ప్రత్యేక పూల అలంకరణలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సమస్యలు పరిష్కారం కోసమే మా పోరాటం

చాగల్లు, జనవరి 24 :అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కోసమే మేముపోరాటం చేస్తున్నామని రాజకీయాలతో మాకు సంబంధంలేదని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు పి.విజయకుమారి, బి.మహాలక్ష్మి అన్నారు. 42 రోజుల పాటు సమ్మెకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.